

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

మేడ్చల్-మల్కాజ్ గిరి | గురువారం | 22-10-2026 | సంపుటి: 3 | సంచిక: 257 | పేజీలు : 8 | వెల : 2/-
MEDCHAL-MALKAJGIRI | THURSDAY | 22-10-2026 | V0LUME : 3 | ISSUE : 257 | PAGES: 8 | COST: 2/-

దేశ శత్రువులను గుర్తించి
## ఓడించాలి

- ప్రధాని మోదీ పిలుపు..
- 'దేశమే ప్రథమం' అంటూ ఐక్యతకు ఆహ్వానం
- సమాజాన్ని విభజించే, భారతీయ సంస్కృతిని ద్వేషించే వారే దేశ శత్రువులని వ్యాఖ్య
- విజయదశమి సందర్భంగా ఢిల్లీలో రావణ దహన కార్యక్రమంలో ప్రసంగం
- 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల సాధనకు సమష్టి కృషి అవసరం


4

తిరుగుబాటు కోసమే
## ప్రయత్నాంకు రాహుల్ గాంధీ..

- బీజేపీ ఎంపీ సంచలన ఆరోపణలు
- ప్రభుత్వాన్ని మార్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయన్న సంబిత్ పాత్ర
- నవంబర్ 1న భారీ నిరసనలకు సిద్ధమవుతున్నాయని ఆరోపణ
- సంజయ్ రౌత్ వ్యాఖ్యలపైనా బీజేపీ నేత అభ్యంతరం


4

## సీజేపీ నేతలకు బెయిల్

- వారం రోజుల తర్వాత తీహార్ జైలు నుంచి విడుదల
- ఒక్కొక్కరికి రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో బెయిల్
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోమని కోర్టుకు హామీ


4

# దసరా జోష్

- ఒక్కరోజే ప్రభుత్వానికి రూ.303 కోట్ల ఆదాయం
- 19 రోజుల్లోనే రూ.2 వేల కోట్ల మద్యం విక్రయాలు
- గత ఏడాదితో పోలిస్తే 37.02 శాతం పెరిగిన ఎక్సైజ్ ఆదాయం

3





అమరుల త్యాగాలతోనే
# రాష్ట్రంలో శాంతిభద్రతలు

- పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యం
- కొత్త తరహా నేరాలను ఎదుర్కొనేందుకు నైపుణ్యాలు పెంచుకోవాలి
- నిజాయతీగా సేవ చేయడమే అమరులకు నిజమైన నివాళి
- డీజీపీ ఆనంద్

**హైదరాబాద్, అక్టోబర్ 21:** ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని డిజిపి సి.వి. ఆనంద్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తీవ్రవాదం, నక్సలిజం, మావోయిజం, ఇతర అసాంఘిక శక్తులను ఎదుర్కొనే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులర్పించి,

మిగతా 2వ పేజీలో..



## మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

- కర్నాటక సీఎం డికే ఆహ్వానం
- చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి

2


2

## పోలీస్ అమరుల కుటుంబాలకు అండ

- పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యం
- 2028లోగా శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం
- ఎన్నడూ లేని విధంగా 112మంది డీఎస్పీలను నియమించాం
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం రేవంత్

వైభవంగా దుర్గామాత
## నిమజ్జనాలు

- ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ పరిసర ప్రాంతాల్లో నేడు ట్రాఫిక్ ఆంక్షలు
- హుస్సేన్ సాగర్ చుట్టూ ముగింపు వేడుకలు.. ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసుల సూచన


2

# ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టాలి

- రామప్ప చెరువులో 29 అడుగుల నిల్వ
- ఉపాధి హామీ పనులతో నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలి
- గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**ములుగు, అక్టోబర్ 21 :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఆరు

మిగతా 2వ పేజీలో..





ఏఐ వినియోగంలో
## అప్రమత్తంగా ఉండాలి

- టీవీ ఛానళ్లకు కేంద్రం హెచ్చరిక
- వార్తలు, గ్రాఫిక్స్ లో ఏఐని సహాయక సాధనంగానే వినియోగించాలి
- వాస్తవాల వక్రీకరణ, నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తప్పవు
- చర్చల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలకు తావివ్వొద్దని సూచన
- అభ్యంతరకర ప్రసారాలను నిలిపివేయాలని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** టెలివిజన్ ఛానళ్లు వార్తలు, కార్యక్రమాల ప్రసారంలో నిర్దేశిత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది. వార్తల వాస్తవాలను వక్రీకరించినా,

మిగతా 3వ పేజీలో..




## ఎస్‌బీఐ ఖాతాలపై సైబర్ దాడి

- డార్క్‌వెబ్‌లోకి 3,897 మంది కస్టమర్ల వివరాలు
- ధ్రువీకరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- దర్యాప్తునకు థర్డ్ పార్టీ సైబర్ ఏజెన్సీ నియామకం

**హైదరాబాద్, అక్టోబర్ 21 :** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) సైబర్ దాడికి గురైంది. హ్యాకర్ల దాడి కారణంగా 3,897 మంది వినియోగదారులకు సంబంధించిన వ్యక్తిగత డేటా బహిర్గతమై డార్క్ వెబ్‌లోకి వెళ్లినట్లు ఎస్‌బీఐ అధికారికంగా ధ్రువీకరించింది. ఈ డేటా లీక్‌లో కస్టమర్ల పేర్లు, లింగం,

మిగతా 2వ పేజీలో..

ముగిసిన దసరా సెలవులు
## హైదరాబాద్ బాట పట్టిన జనం

- పంతంగి, రాయగిరి టోల్‌ప్లాజాల వద్ద భారీగా వాహనాల రద్దీ
- చౌటుప్పల్ సమీపంలో 2–3 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- గురువారం నుంచి పునఃప్రారంభం కానున్న విద్యాసంస్థలు, కార్యాలయాలు

2




3

సాంస్కృతిక వైభవాన్ని చాటేలా
## కళా ప్రదర్శనలు

- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

## కోయంబత్తూర్ పేలుళ్ల దోషులకు పెరోల్.. విజయ్ సర్కారుపై విమర్శలు

- యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న ఐదుగురికి 60 రోజుల పెరోల్
- రాజకీయ లబ్ధి కోసమేనంటూ బీజేపీ ఆరోపణలు
- వ్యక్తిగత, ఆరోగ్య సమస్యల కారణంగా దరఖాస్తు చేసుకున్న దోషులు

4

# అమరుల త్యాగాలతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలు

**మొదటిపేజీ తరువాయి**

వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ ఉద్యమాల గడ్డ అని, నక్సలైట్ల హింసను ఎదుర్కొనే క్రమంలో వందలాది మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి ధైర్యసాహసాల ఫలితంగానే రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడి అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేయడం పోలీసుల పట్టుదలకు నిదర్శనమన్నారు. 1997లో తాను నిజామాబాద్ ఎస్పీగా పని చేసిన సమయంలో 126 మంది పోలీసులు అమరులైన ఘటనను గుర్తుచేస్తూ, మందుపాతరలు, కాల్పులు, పోలీసు సిబ్బందిపై దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 154 మంది పోలీసుల్లో తెలంగాణకు చెందిన ఏఎస్ఐ దేవ్‌సింగ్, కానిస్టేబుళ్లు ఎంపల్లి ప్రమోద్‌కుమార్, శీలం కరుణాకర్ ప్రాణత్యాగం చేశారన్నారు. పోలీసు కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, అమరవీరుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. పండుగలు, సెలవు రోజుల్లోనూ ప్రజల భద్రత కోసం పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ముఖ్యమంత్రి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపీఎస్)ను ప్రారంభించారని, ప్రస్తుతం సుమారు 350 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మంచిరేవులలో శాశ్వత క్యాంపస్ ఏప్రిల్ నాటికి పూర్తయితే సుమారు 720 మంది విద్యార్థులకు విద్య అందించే అవకాశం ఉంటుందని, పోలీసు సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, ఆహార కల్తీ, రోడ్డు ప్రమాదాలు, వ్యవస్థీకృత నేరాలు కొత్త సవాళ్లుగా మారుతున్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు సిబ్బంది నిరంతరం నైపుణ్యాలు పెంపొందించుకుని, ఇన్ సర్వీస్ శిక్షణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఆధునిక నేరాల నియంత్రణతోపాటు ప్రాథమిక, విజిబుల్ పోలీసింగ్‌ను కొనసాగించాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాల నియంత్రణకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ ఫోర్స్, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి టిమార్స్, ఆహార కల్తీ నియంత్రణకు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం ద్వారా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. తెలంగాణ జనాభాలో కేవలం 0.3 శాతం మందికే పోలీసు యూనిఫాం ధరించి ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని డీజీపీ పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు చట్టప్రకారం, నిజాయతీతో పరిష్కారం చూపాలని, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. చట్టాన్ని సమర్థంగా అమలు చేస్తూ ప్రజలకు నిబద్ధతతో సేవలందించడమే పోలీసు అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.

# ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టాలి

**మొదటిపేజీ తరువాయి**

నెలలుగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పరిధిలోని రామప్ప చెరువు, అక్కడి డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామప్ప చెరువులో ప్రస్తుతం 29 అడుగుల మేర నీరు అందుబాటులో ఉందని తెలిపారు. గోదావరి నుంచి నీటిని పంపింగ్ చేసి చెరువులు, పరిసర ప్రాంతాలకు నీటి సరఫరా మెరుగుపరిచే అవకాశాలను పరిశీలిస్తున్నామని వెల్లడించారు. నీటి నిల్వలు పెరిగేందుకు ఏటా ఇచ్చే విరామాన్ని దృష్టిలో ఉంచుకుని మరో రెండు రోజుల్లో నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులను కోరినట్లు చెప్పారు. రామప్ప నుంచి నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట, మల్లంపల్లి పరిసర ప్రాంతాలతోపాటు భూపాలపల్లి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నీటి సరఫరా వ్యవస్థలు, చెరువులపై ఆధారపడిన గ్రామాలు, భూగర్భ జలాల పరిస్థితిని అధికారులు నిరంతరం పరిశీలిస్తున్నారని తెలిపారు.

**ప్రకృతి వైపరీత్యాలపై రాజకీయాలు తగవు**

అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి పరిణామాలను ఏ శక్తీ పూర్తిగా నియంత్రించలేదని, ఇలాంటి పరిస్థితులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని మంత్రి సీతక్క అన్నారు. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఉష్ణోగ్రతల్లో వస్తున్న మార్పులు వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నాయన్నారు. ప్రకృతి సవాళ్లను ఎదుర్కొనేందుకు రాజకీయ విమర్శల కంటే సమష్టి కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు.

**ఉపాధి హామీతో నీటి సంరక్షణకు పెద్ద పీట**

వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, నీటి కుంటలు, చెక్‌డ్యామ్‌లు, చెరువుల పునరుద్ధరణతోపాటు బోర్ల రీచార్జ్ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద విస్తృతంగా నీటి సంరక్షణ పనులు చేపట్టాలని, కూలీల సంఖ్యను పెంచి అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు, గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఇప్పటినుంచే నీటి నిల్వలను పెంచుకుంటే భవిష్యత్తులో నీటి ఎద్దడి తీవ్రతను తగ్గించవచ్చన్నారు.

**తాగునీటికి అత్యంత ప్రాధాన్యం**

సాగునీటి అవసరాలతోపాటు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని సీతక్క స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రామప్పులక్నవరం కాలువ వంటి ప్రతిపాదిత ప్రాజెక్టులతోపాటు ఇతర ప్రత్యామ్నాయ నీటి వనరులను అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తామని, నీటి సంరక్షణలో ప్రజలందరూ సహకరించాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

# ఎస్‌బీఐ ఖాతాలపై సైబర్ దాడి

**మొదటిపేజీ తరువాయి**

మొబైల్ నంబర్లు, పుట్టిన తేదీ, నివాస చిరునామాలు, ఈమెయిల్ ఐడీలతో పాటు లోన్ అప్లికేషన్‌లకు సంబంధించిన కీలక సమాచారం ఉన్నట్లు తెలిసింది. డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ (డీసీఏ), ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ వంటి థ్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి అందిన అలర్ట్ ఆధారంగా ఈ వ్యవహారం బయటపడింది. ప్రాథమికంగా డార్క్‌వెబ్‌లో లభ్యమైన సుమారు 3.75 లక్షల రికార్డుల డేటాసెట్‌ను విశ్లేషించగా, అందులో 3,897 ఎస్‌బీఐ కస్టమర్ రికార్డులు లీక్ అయినట్లు గుర్తించారు. తక్షణమే అప్రమత్తమైన ఎస్‌బీఐ యాక్షన్ ప్రోటోకాల్‌ను యాక్టివేట్ చేయడంతో పాటు, ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు సిఇఆర్టిఇన్ ప్యానెల్‌లోని స్వతంత్ర సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీని రంగంలోకి దించింది.

**కోర్ బ్యాంకింగ్ సేవలు భద్రం – సాధారణంగానే లావాదేవీలు**

ఈ సైబర్ దాడి వల్ల బ్యాంకు కోర్ ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ సేవలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడలేదని ఎస్‌బీఐ తేల్చిచెప్పింది. కస్టమర్ల రికార్డులు కొన్ని లీక్ అయినప్పటికీ, బ్యాంకు నిత్యవారీ వ్యాపార కార్యకలాపాలు ఎప్పటిలాగే సాగుతున్నాయని వెల్లడించింది. లీక్ అయిన సమాచారం యొక్క మూలాన్ని తెలుసుకోవడానికి మరియు వినియోగదారులకు కలిగే నష్ట తీవ్రతను అంచనా వేయడానికి సమగ్ర విచారణ కొనసాగుతోందని, దర్యాప్తు ముగిశాక తగిన సరిదిద్దే చర్యలు తీసుకుంటామని బ్యాంకు యాజమాన్యం స్పష్టం చేసింది.








# పోలీస్ అమరుల కుటుంబాలకు అండ

**హైదరాబాద్, అక్టోబర్ 21 :**

ఈ రోజు మనందరికీ ఎంతో భావోద్వేగమైన రోజు.. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరులను స్మరించుకునే రోజు అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. అమరులకు నివాళులర్పిస్తూ అమరుల కుటుంబం ఒంటరి కాదు.. వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణలో వారి త్యాగాలను మరువలేమన్నారు. ఈ ఏడాది 155మంది పోలీసులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా గోషామహల్ పోలీస్ స్టేడియంలో బుధవారం జరిగిన పోలీస్ స్మారక పరేడ్ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యమని, అందుకే పోలీస్ శాఖకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని తెలిపారు. 2028లోగా పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112మంది డీఎస్పీలను నియమించామని, ట్రాన్స్‌జెండర్స్‌ను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించి వారి ఆత్మగౌరవాన్ని పెంచామని తెలిపారు. గతంలో విధి నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుళ్లకు రూ.40 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఉంటే దానిని ఏకంగా రూ.కోటికి పెంచామని, హెడ్ కానిస్టేబుళ్ళ, ఏఎసఐ లకు గతంలో రూ.45 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.కోటికి పెంచామని, ఎసఐలకు రూ.45 లక్షలు, ఇన్‌స్పెక్టర్లకు రూ.50 లక్షలు ఉంటే దీనిని రూ.1.25 కోట్లుకు పెంచామని, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులకు రూ.50 లక్షలు ఉంటే తాము రూ.1.50 కోట్లకు, ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు రూ.కోటి పరిహారం ఉంటే దానిని రూ.2 కోట్లకు పెంచామని వివరించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు.. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం అని అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించి హోమ్ గార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు వారి పిల్లలకు ఇందులో అవకాశం కల్పించామన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయే హోంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నామని, ఈ ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నానని చెప్పారు.

**కాలంతోపాటు నేర స్వభావం మారుతోంది**

కాలంతోపాటు నేర స్వభావం కూడా మారుతోందని, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖను ఆధునీకరించాలని నిర్ణయించామని సీఎం చెప్పారు. ఆధునిక సాంకేతికతను వినియోగించాలని నిర్ణయించామంటూ సాంకేతికత ఎంత పెరిగినా పోలీసుల మానవీయ దృక్పథం మారకూడదని స్పష్టం చేశారు. డ్రగ్స్, గంజాయి వ్యాప్తి అత్యంత ప్రమాదకరమంటూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడాలన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ ఫోర్స్ పనితీరును, డీజీపీని అభినందిస్తున్నానన్నారు. కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపేందుకు టీజీ సేఫ్‌ను తీసుకొచ్చామని, షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తూ మహిళల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

**మహిళలకు అండగా ఉండేందుకు 'స్టాండ్ విత్ హర్'**

మహిళలకు అండగా నిలిచే సామాజిక బాధ్యతను పెంచడానికి స్టాండ్ విత్ హర్ కార్యక్రమాన్ని ఈ ఏడాది మార్చిలో ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలు, పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రక్షణ అందించడానికి ఏప్రిల్‌లో స్పందన తక్షణ రక్షణ బృందాలను ప్రారంభించామన్నారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. బాధితులకు న్యాయం అందించడంలో జాప్యం జరగకూడదన్నారు. మహిళల భద్రత కేవలం పోలీసు శాఖ బాధ్యతే□ కాదు.. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. చివరగా పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా ఒక మాట చెప్పాలనుకుంటున్నా.. మీరు కోల్పోయిన వ్యక్తిని ఎవరూ తిరిగి తీసుకురాలేరు.. మీ కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ పూర్తిగా భర్తీ చేయలేరు.. కానీ మీ బాధలో మీరు ఒంటరివారు కాదు.. మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది.. పోలీసు శాఖ అండగా ఉంటుంది.. తెలంగాణ సమాజం అండగా ఉంటుంది.. అని హామీ ఇచ్చారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ప్రతి సిబ్బందికి ఒక మాట చెప్పాలనుకుంటున్నా.. మీ క్రమశిక్షణే మీ బలం.. మీ నిజాయతీయే మీ గౌరవం.. ప్రజలకు మీరు అందించే భరోసాయే మీకు లభించే గొప్ప గుర్తింపు.. ప్రజల భద్రతకు మీరు అండగా నిలవండి.. మీ సంక్షేమానికి, మీ కుటుంబాల భవిష్యత్తుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది.. అమరుల త్యాగాలను గౌరవిద్దాం.. వారి ఆశయాలను కొనసాగిద్దాం. శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.





# మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

**మైసూరు, అక్టోబర్ 21 :**

చారిత్రక మైసూరు దసరా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం జంబూ సవారిలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ఊరేగింపులో పాల్గొన్నాయి. రంగురంగుల వస్త్రధారణలు, సంప్రదాయ నృత్యాలు, కళాకారుల ప్రదర్శనలు, అలంకరించిన ఏనుగులు ఈ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. కర్నాటక నాడ హబ్బ (రాష్ట్ర పండుగ) ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి. కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తోపాటు ఎంతోమంది దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులతో కలిసి ఉత్సవాలను వీక్షించారు. మైసూరు రాజభవనం ముందు నిర్వహించిన ఈ దసరా వేడుకల్లో పాల్గొనడానికి ముందు ముఖ్యమంత్రి మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించారు.

## ముగిసిన దసరా సెలవులు హైదరాబాద్ బాట పట్టిన జనం

**హైదరాబాద్, అక్టోబరు 21:**

దసరా పండుగ సెలవులు ముగియడంతో నగరవాసులు తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. పల్లెల్లో పండుగ వేడుకలను ముగించుకుని నగరబాట పట్టడంతో ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. గురువారం నుంచి పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు తిరిగి ప్రారంభం కానుండటంతో పెద్ద సంఖ్యలో ప్రజలు నగరానికి తరలివస్తున్నారు. ఫలితంగా శివారు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**వాహనాలతో కిక్కిరిసిన జాతీయ రహదారులు**

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్65), వరంగల్-హైదరాబాద్ మార్గం (ఎన్‌హెచ్163)పై వాహనాలు బారులు తీరాయి. బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు భారీగా తరలిరావడంతో టోల్‌ప్లాజాల వద్ద రద్దీ తీవ్రరూపం దాల్చింది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా, బీబీనగర్ సమీపంలోని రాయగిరి, గూడూరు టోల్‌గేట్ల వద్ద వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోయాయి. చౌటుప్పల్ పరిసరాల్లో సుమారు రెండు నుంచి మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా కదలడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

వాహనాల రద్దీ పెరగడంతో పోలీసు, రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని కీలక కూడళ్ల వద్ద ప్రత్యేక బృందాలను మోహరించారు. చౌటుప్పల్ వద్ద రద్దీని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాల్లోకి వాహనాలను మళ్లిస్తున్నారు. వరంగల్, విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలు ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) మీదుగా సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. టోల్‌ప్లాజాల వద్ద వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ఫాస్ట్‌ట్యాగ్ స్కానర్లను ముందుగానే తనిఖీ చేశారు. అదనపు సిబ్బందితో హ్యాండ్‌హెల్డ్ యంత్రాల ద్వారా టోల్ రుసుము వసూళ్లను వేగవంతం చేస్తున్నారు. అంబులెన్సులు, ఇతర అత్యవసర వాహనాల కోసం ప్రత్యేక లేన్లను ఏర్పాటు చేశారు.

**బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలోనూ రద్దీ**

మరోవైపు ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లతోపాటు సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ పెరిగింది. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు సైతం ప్రయాణికులతో నిండిపోయి నగరానికి చేరుకుంటున్నాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వాహనాల రాక మరింత పెరిగే అవకాశం ఉండటంతో పోలీసులు ప్రధాన రహదారులపై గస్తీని ముమ్మరం చేశారు.





# వైభవంగా దుర్గామాత నిమజ్జనాలు

**హైదరాబాద్, అక్టోబర్ 21:**

నగరంలో దుర్గామాత శరన్నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా అమ్మవారి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కోలాహలంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో హుస్సేన్‌సాగర్ పరిసర ప్రాంతాల్లోని ప్రధాన మార్గాల్లో భారీ ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉండటంతో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పలు మార్గాల్లో ట్రాఫిక్ ను దారి మళ్లిస్తున్నారు.

**ముఖ్యమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు**

పీపుల్స్ ప్లాజా, గార్డెన్ పాయింట్, జలవిహార్, సంజీవయ్య పార్క్ జేబీ పాండ్స్ వద్ద నిమజ్జనాలకు ఏర్పాట్లు చేశారు. ఖైరతాబాద్ రూట్: పంజాగుట్ట, రాజ్భవన్ వైపు నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్కు వచ్చే వాహనాలను ఇతర మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. వి.వి విగ్రహం వద్ద ట్రాఫిక్ ను నిరంకారి జంక్షన్ వైపు పంపిస్తున్నారు. ఇక్బాల్ మినార్ వైపు సాధారణ వాహనాలకు ప్రవేశం లేదు. కేవలం నిమజ్జనానికి వచ్చే వాహనాలకు మాత్రమే అనుమతిస్తున్నారు. పాత పోలీస్ స్టేషన్ సైఫాబాద్ వద్ద వాహనాలను రవీంద్ర భారతి, మాసాబ్యాంక్ వైపు మళ్లిస్తు న్నారు. ఖైరతాబాద్ బడా గణేశ్ లేన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వాహనాలు నిలిపివేశారు. అప్పర్ ట్యాంక్ బండ్ నుంచి వచ్చే వాహనాలను లిబర్టీ వైపు మళ్లిస్తుండగా లిబర్టీ నుంచి సెక్రటేరియట్ జంక్షన్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి లేదు. నల్లగుట్ట బ్రిడ్జ్, పీవీ మార్గ్ నుంచి వచ్చే ట్రాఫిక్ను మినిస్టర్ రోడ్డు వైపు మళ్లిస్తున్నారు. రాణిగంజ్, మినిస్టర్ రోడ్డు నుంచి నెక్లెస్ రోడ్డు వైపు వెళ్లే వారికి ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు.

**ప్రయాణికులకు పోలీసుల విజ్ఞప్తి**

నిమజ్జన ప్రాంతాల పరిసరాల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం. ఉన్నందున, నగర ప్రజలు, వాహదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. అవసరమైన వారు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవా లని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించి నిబంధనలు పాటించాలని కోరారు.

# సాంస్కృతిక వైభవాన్ని చాటేలా కళా ప్రదర్శనలు

**హైదరాబాద్, అక్టోబర్ 21:**

తెలంగాణ సాంస్కృతిక, కళా వారసత్వాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 సందర్భంగా జానపద, శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన బుధవారం సమీక్ష నిర్వహించారు. సమ్మిట్ నిర్వహణ, అతిథులకు స్వాగతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులు హాజరుకానున్న ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణ పెట్టుబడుల అవకాశాలతోపాటు రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని సీఎస్ సూచించారు. సమ్మిట్ ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులకు ఘన స్వాగతం పలికేలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ కళారూపాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. సమ్మిట్‌లో భాగంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న రక్షా ఎక్స్‌పో, చివరి రోజైన 9న ఏర్పాటు చేయనున్న ఎయిర్ షోను వీక్షించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆ రోజున తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక కల్చరల్ కార్నివాల్ నిర్వహించాలని ఆదేశించారు.

**సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పించాలి**

సమ్మిట్‌కు కర్టెన్ రైజర్ కార్యక్రమాలను ఈ నెల 24న హైదరాబాద్‌లో, 29న దిల్లీలో ఘనంగా నిర్వహించాలని సీఎస్ సూచించారు. సమ్మిట్, రక్షా ఎక్స్‌పోలకు సంబంధించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దిల్లీ, ముంబై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఆకర్షణీయమైన హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. దిల్లీలోని తెలంగాణ భవన్‌తో పాటు ఇతర ప్రముఖ ప్రాంతాల్లోనూ ప్రచార హోర్డింగులు ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మార్గంతోపాటు నగరంలోని ప్రధాన రహదారులు, ప్రముఖ ప్రాంతాలు, స్టార్ హోటళ్ల వద్ద వెంటనే హోర్డింగులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయస్థాయి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు సోషల్ మీడియా వేదికల ద్వారా సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. సినీ ప్రముఖులు, ఇతర సెలబ్రిటీల భాగస్వామ్యంతో ప్రత్యేక షార్ట్ ఫిల్మ్‌లు రూపొందించి, సమ్మిట్ ప్రాధాన్యతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శులు హరిచందన, శశాంక, ముకుంద్ రెడ్డి, అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వో మల్సూర్, డిజిటల్ విభాగం డైరెక్టర్ కర్రీ శ్రీరామ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నార్లాపూర్ నుంచి యెల్లూరుకు నీరు విడుదల

- **పాలమూరు జిల్లాకు అదనంగా లక్ష ఎకరాలకు సాగునీరు**

**నార్లాపూర్, అక్టోబర్ 21 :**

నార్లాపూర్ జలాశయం నుండి యెల్లూరు జలాశయంలోకి వెయ్యి క్యూసెక్కుల నీటిని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం విడుదల చేశారు. దీని వల్ల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా అదనంగా లక్ష ఎకరాల వ్యవసాయ భూమికి నీరందించేందుకు మార్గం సుగమమైంది. ఈ నీటి విడుదల వల్ల కల్వకుర్తి, అచ్చంపేట్, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గాల్లోని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద ఉన్న వ్యవసాయ భూములకు నేరుగా ప్రయోజనం చేకూరుతుంది. వ్యవసాయ అవసరాలతోపాటు తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూసేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ మౌలిక సదుపాయాలను కూడా వినియోగిస్తోంది. తమ పాలనలో సాగునీటి ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేసిన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం వింతగా ఉందని మంత్రి జూపల్లి ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయి వాస్తవాలను అంచనా వేయకుండా నీటి విడుదలను కోరడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అవుతుందన్నారు.



**పెండింగ్‌లో ఉన్న కాలువ పనులు**

క్షేత్రస్థాయిలోని కార్యాచరణ వాస్తవాలను వివరిస్తూ నార్లాపూర్, ఈదుల మధ్య కాలువ తవ్వకాలు, వంతెన నిర్మాణం సహా కీలకమైన నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయని మంత్రి చెప్పారు. మూడు కీలకమైన మధ్యంతర ప్రదేశాలలో కందకాలు, సొరంగం తవ్వే పనులు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. కొన్నిచోట్ల గట్టి రాతి నిర్మాణాలను తవ్వడానికి నిర్మాణ పటిష్టతను నిర్ధారించడానికి అదనపు సమయం పడుతుందన్నారు. కాగా, కాలువ పూర్తి కాకముందే పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేయడం వల్ల మధ్యలోనే నిర్మాణ నష్టం, ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.

**గత ప్రభుత్వం వల్ల ఆలస్యం**

ప్యాకేజీ~3 కింద పనులు పూర్తికాకపోవడమే ఈ ఆలస్యానికి కారణమని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. మిగిలిన కాలువ తవ్వకం, వంతెన నిర్మాణం పూర్తి చేయడానికి మరో మూడు నెలల సమయం పడుతుందని అంచనా. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కేటీఆర్ సహా బీఆర్ఎస్ సీనియర్ నాయకులను ఉద్దేశించి మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ఏదైనా ప్రకటన చేసే ముందు ప్రాజెక్టు స్థలాలను స్వయంగా పరిశీలించాలని సూచించారు.

# మోదీ రైతు వ్యతిరేక విధానాలపై సమర భేరి

- **నవంబర్ 15 నుంచి రైతు సంఘం జాతీయ మహాసభలు**
- **తెలంగాణ రైతాంగ పురిటిగడ్డ నల్లగొండలో ఏర్పాటు**
- **రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని వెల్లడి**

**ఖమ్మం, అక్టోబర్ 21**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటిగడ్డ అయిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహా సభలను అత్యంత ఉద్యమ స్ఫూర్తితో నిర్వ హించబోతున్నామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ వెల్లడించారు. బుధవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి రావడానికి ముందు నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన అనేక వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పక్కాగా అమలు చేస్తామని, ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ మాటలన్నింటినీ తుంగలో తొక్కిందని పోతినేని విమర్శించారు. దేశ వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేస్తూ కార్పొరేట్ శక్తులకు, బహుళజాతి కంపెనీలకు ధారాదత్తం చేసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందన్నారు. జాతీయ మహాసభల ద్వారా మోదీ రైతు వ్యతిరేక విధానా లపై సమరభేరి మోగిస్తామన్నారు. నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరగనున్న ఈ చరిత్రాత్మక మహాసభల వివరాలను ఆయన తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఖమ్మం జిల్లాలో 26వ మహాసభలు జరిగాయని, సరిగ్గా 37 సంవత్స రాల తర్వాత మళ్లీ 1979లో ఖమ్మంలోనే జరిగాయని గుర్తు చేశారు. ఇప్పుడు 37 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత స్వతంత్ర తెలంగాణ గడ్డపై ఈ జాతీయ మహాసభలు జరగడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 15న మహాసభల ప్రారంభం సందర్భంగా 15 వేల మంది క్రమశిక్షణ కలిగిన రెడ్ షర్ట్ వలంటీర్లతో భారీ ప్రదర్శన, కవాతు నిర్వహిస్తున్నామని, అలాగే లక్షమందికి పైగా రైతులతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతాంగం, ప్రజానీకం పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు పాల్గొన్నారు.

# పాలమూరు ప్రయోజనాలపై చర్చకు రెడీ

- **మంత్రి జూపల్లి సవాల్ కు సిద్ధం**
- **ప్యాకేజీ-3లో మట్టి తొలగిస్తే నీటి ప్రవాహానికి అడ్డంకులుండవు**
- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి అక్టోబర్ 21:**

పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు విసిరిన సవాల్ ను స్వీక రించేందుకు సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు ప్రజలు, రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అనేక నిర్ణయాలు తీసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలను సరిదిద్దే ప్రయత్నం చేశామని ఆయన పేర్కొన్నారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఎల్లూరు రిజర్వాయరు నీటిని తరలించే నిర్ణయం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తీసుకున్నామని నిరంజన్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించిన తూమును కూడా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ను కోరడంతోనే ఏర్పాటు చేశామని వెల్లడించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో తక్కువ సామర్థ్యంతో నిర్మించిన కాలువల కారణంగా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అనుసంధానించే చర్యలు చేపట్టామని వివరించారు. ఇందులో భాగంగా నార్లాపూర్ నుంచి ఎల్లూరుకు, ఏదుల నుంచి బుద్దారం కాలువకు, వట్టెం రిజర్వాయర్ నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాలువకు అనుసంధానం చేసే నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్యాకేజీ3లో అడ్డంకిగా ఉన్న మట్టిని తొలగించి నీటి ప్రవాహాన్ని కొన సాగించాలని నిరంజన్ రెడ్డి సూచించారు. ప్రస్తుతం ఉన్న పంపులను నడిపేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని, పది పంపులను ఒకేసారి నడిపే విషయంలోనే సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ఏదుల, వట్టెం రిజర్వాయర్ల వద్ద పంపులు సిద్ధంగా ఉన్నాయని, అక్కడి నుంచి కరివెన వరకు నీటిని తరలించే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి రిజర్వా యర్ లో ఐదు టీఎంసీల నీటిని నింపే వీలుందని, మిగిలిన పనులను వచ్చే ఏడాదిలో పూర్తి చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ప్యాకేజ్3లో అడ్డంకిగా ఉన్న మట్టిని తొలగిస్తే నీటి ప్రవాహానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను మూడేళ్లుగా నిలిపివేసింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన కాలువల నిర్మాణ టెండర్లను ఎందుకు రద్దు చేశారు? తిరిగి టెండర్లు ఎందుకు పిలవలేదు? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ ప్రాజెక్టు పనులు ముందుకు సాగకుండా చేస్తున్నదెవరు అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరే కంగా పనిచేసిన అధికారులను రాష్ట్ర సాగునీటి సలహాదారులుగా నియమించుకోవడం వెనుక ఉద్దేశం ఏమిటని ఆయన నిలదీశారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేయాలని బీఆర్ఎస్ మూడేళ్లుగా కోరుతున్నప్పటికీ మంత్రి జూపల్లి ఒక్కసారి కూడా ఈ అంశంపై ఎందుకు గట్టిగా మాట్లాడలేదని ప్రశ్నించారు. కృష్ణారావుకు వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలపై ఉన్న శ్రద్ధ పాలమూరు ప్రజల ప్రయోజనాలపై లేదని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా, లేకపోయినా పాలమూరు ప్రజల ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాల కోసమే పోరాడామని, ఇకముందూ పోరాడతామని నిరంజన్ రెడ్డి తెలిపారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజల ప్రయోజనాలే శాశ్వతమని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఎవరైనా అధికారంలో ఉండవచ్చని, అయితే తమకు అధికారం ఇచ్చిన ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన వారిని ప్రజలు జీవితాంతం గుర్తుంచుకుంటారని అన్నారు. మంత్రి జూపల్లి తన సవాల్ను స్వీకరించి, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన వాస్తవ పరిస్థితులపై చర్చకు రావాలని నిరంజన్ రెడ్డి కోరారు. రైతులకు ఎదురవుతున్న నీటి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.



# దసరా జోష్

**హైదరాబాద్, అక్టోబర్ 21:**

రాష్ట్రంలో దసరా పండుగ సీజన్ మద్యం వ్యాపారానికి భారీ ఊతమిచ్చింది. పండుగ పూట మందుబాబుల కొనుగోళ్లతో ఎక్సైజ్ శాఖకు కాసుల వర్షం కురిసింది. అక్టోబర్ మొదటి 19 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా రూ.2,054.51 కోట్ల విలువైన మద్యం విక్రయాలు నమోదైనట్లు ఎక్సైజ్ శాఖ అధికారిక గణాంకాలు వెల్లడించాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే అమ్మకాల విలువ 37.02 శాతం పెరగడం గమనార్హం. ముఖ్యంగా బీర్ల విక్రయాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించగా ఈనెల 19న ఒక్క రోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం అమ్ముడవడం గమనార్హం. ఎక్సైజ్ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఈనెల 1 నుంచి 19వ తేదీ వరకు రాష్ట్రంలో మద్యం అమ్మకాల విలువ రూ.2,054.51 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో నమోదైన విక్రయాలతో పోలిస్తే ఈసారి 37.02 శాతం వృద్ధి నమోదైంది. ఈ నెల ప్రారంభంలో అమ్మకాలు కొంత నెమ్మదిగా సాగినప్పటికీ రెండో వారం నుంచి విక్రయాలు భారీగా పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి.

**పెరిగిన బీర్లు, ఐఎంఎఫ్ఎల్ అమ్మకాలు**

ఈనెల 16వ తేదీ నాటికి రూ.1.527.85 కోట్లుగా ఉన్న మొత్తం అమ్మకాల విలువ 19వ తేదీ నాటికి రూ.2 వేల కోట్లను దాటింది. దీంతో దసరా సీజన్లో మద్యం విక్రయాలపై మరోసారి చర్చ మొదలైంది. ఈసారి మద్యం విక్రయాల్లో బీర్ల వాటా ప్రత్యేకంగా కనిపిస్తోంది. 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 30.37 లక్షల కేసుల బీర్లు అమ్ముడు అయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 21.55 ల క్షల కేసులుగా ఉంది. అంటే ఈసారి 8.82 లక్షల కేసుల బీర్లు అదనంగా విక్రయం అయ్యాయి. బీర్ల అమ్మకాల్లో 40.9 మొదటిపేజీ తరువాయి... కూడా పెరిగాయి. గత ఏడాది ఇదే కాలంలో 14.16 లక్షల కేసులుగా ఉన్న అమ్మకాలు.. ఈసారి 18.38 లక్షల కేసులకు చేరుకున్నాయి. ఈసారి మద్యం విక్రయాల్లో 29.80 శాతం వృద్ధి నమోదైంది. మొత్తంగా బీర్లు, ఇతర మద్యం రకాల విక్రయాలు రెండింటిలోనూ పెరుగుదల కని పించింది. దసరా సీజన్ రోజువారీ విక్రయాలు కూడా గణనీయంగా పెరిగాయి. ఈనెల 19న ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం విక్రయాలు నమోదు అయ్యాయి. గత ఏడాది ఇదే రోజుతో పోలిస్తే అమ్మకాల విలువలో 801.90 శాతం వృద్ధి నమోదైనట్లు అందించిన గణాంకాలు పేర్కొంటున్నాయి. తెలంగాణ ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ ఆదాయం సమకూర్చే ముఖ్యమైన విభాగాల్లో ఒకటి. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో మద్యం విక్రయాలు పెరిగినప్పుడు ప్రభుత్వానికి వచ్చే ఆదాయంపైనా సర్వత్రా ఆసక్తి పెరుగుతుంది.



# ఏఐ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి**

ప్రసార నిబంధనలను ఉల్లంఘించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వార్తల రూపకల్పన, గ్రాఫిక్స్, వర్చువల్ న్యూస్ ప్రెజెంటేషన్లలో ఏఐను సహాయక సాధనంగా మాత్రమే ఉపయోగించాలని మంత్రిత్వ శాఖ తెలిపింది. సాంకేతికత వినియోగం వల్ల వార్తల కచ్చితత్వం, విశ్వసనీయతకు భంగం కలగకూడదని పేర్కొంది. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్స్ చట్టం 1995, నిబంధనలు 1994 కింద అమల్లో ఉన్న ప్రోగ్రామ్ కోడ్‌ను కొన్ని ఛానళ్లు ఉల్లంఘిస్తున్నట్లు గుర్తుచేసింది. నిబంధనలకు విరుద్ధంగా ప్రసారాలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఒకే తరహా వార్తలు, దృశ్యాలు పలు ఛానళ్లలో పదేపదే ప్రసారమవుతున్న తీరుపై అంతర్‌శాఖల కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. టీవీ కార్యక్రమాల్లో అభ్యంతరకరమైన భాష, అనుచిత ప్రవర్తనను సాధారణమైనవిగా చిత్రీకరించకూడదని సూచించింది.

చర్చా కార్యక్రమాలకు ప్యానెలిస్టులను ఎంపిక చేసే విషయంలోనూ అప్రమత్తత అవసరమని కేంద్రం పేర్కొంది. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, సమాజంలో ఉద్రిక్తతలు పెంచేలా వ్యాఖ్యలు చేయడానికి అవకాశం ఇవ్వకూడదని తెలిపింది. అలాంటి వ్యాఖ్యలు చోటుచేసుకుంటే వాటిని మ్యూట్ చేయడం, హెచ్చరికలు జారీ చేయడం, డిస్‌క్లెయిమర్లు ప్రదర్శించడం లేదా అవసరమైతే ప్రసారాన్ని నిలిపివేయడం వంటి చర్యలు తీసుకోవాలని ఛానళ్లకు సూచించింది.



# వకుళాభరణానికి గవర్నర్ ప్రశంసలు

- **పుస్తకాలను స్వీకరించిన గవర్నర్. ఆత్మీయ చర్చ**
- **రచనా వ్యాపకాన్ని కొనసాగించాలని సూచన**

**హైదరాబాద్, అక్టోబర్ 21:**

బీసీ కమిషన్ మాజీ చైర్మన్, రచయిత డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు రచనా కృషిని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభినందించారు. ఈ వ్యాపకాన్ని కొనసాగించాలని సూచించారు. లోక్ భవన్‌లో గవర్నర్ ను డాక్టర్ వకుళాభరణం తన సతీమణి సుధాశ్రీతో బుధవారం ప్రత్యేకంగా కలిశారు. విజయదశమి సందర్భంగా జమ్మి ఆకులు అందజేసి,పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్ శాలువాతో సత్కరించి, జ్ఞాపికను సమర్పించారు. తాను రచించిన 'సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వంఅభివృద్ధి దిశగా జీఎస్టీ', 'శ్రీ నరేంద్ర మోదీ: భారత్ ను విశ్వ వేదికపై నిలిపిన మహానాయకుడు', 'అంత్యోదయం నుంచి వికసిత్ భారత్', 'మోడీ వాణి: సేవ సంకల్పం, వికసిత భారత్' పుస్తకాలను అందజేశారు. గవర్నర్ ఈ పుస్తకాలను స్వీకరించి వాటిలోని అంశాలపై ఆసక్తిగా చర్చించారు. వకుళాభరణం దంపతులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి వ్యక్తిగత, కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీసీ కమిషన్ చైర్మన్ గా, సభ్యుడిగా వకుళాభరణం నిర్వర్తించిన బాధ్యతలు, చేపట్టిన కార్యక్రమాల గురించి అడిగి ఆయన పంచుకున్న అనుభవాలను శ్రద్ధగా విన్నారు. ఈ భేటీలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎం.దానకిషోర్ కూడా పాల్గొన్నారు. గవర్నర్ ఆప్యాయత, అభినందనలు తన రచనా వ్యాసంగానికి మరింత ప్రోత్సాహాన్నిచ్చాయని వకుళాభరణం తెలిపారు.



# సీజేపీ నేతలకు బెయిల్

- వారం రోజుల తర్వాత తీహార్ జైలు నుంచి విడుదల
- ఒక్కొక్కరికి రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో బెయిల్
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోమని కోర్టుకు హామీ
- విచారణ తేదీల్లో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం

**ఢిల్లీ, అక్టోబరు 21:**

జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన కేసులో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలకు ఢిల్లీలోని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఎస్ఈఎం) కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అక్టోబరు 13న నిరసనలపై ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ ఆందోళన నిర్వహించడంతో ఢిల్లీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టు జ్యుడీషియల్ కస్టడీకి పంపడంతో వారం రోజులపాటు తీహార్ జైలులో ఉన్న వారు తాజాగా విడుదలయ్యారు.

**బెయిల్‌కు కఠిన నిబంధనలు**

సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలు ఒక్కొక్కరు రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతోపాటు పూచీదారులను సమర్పించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడబోమని, ప్రశాంత వాతావరణాన్ని కాపాడుతామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. జంతర్ మంతర్ వద్ద నిరసనలకు పిలుపునివ్వబోమని, ఆ ప్రాంతాన్ని అధికారికంగా మళ్లీ నిరసన స్థలంగా ప్రకటించే వరకు అక్కడ ఆందోళనల కోసం ప్రజలను సమీకరించబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో నిర్వహించే నిరసనలు, ప్రదర్శనలు రాజ్యాంగ పరిధిలోనే ఉంటాయని కోర్టుకు హామీ ఇచ్చారు. కేసుకు సంబంధించిన ప్రతి విచారణ తేదీన ఇద్దరూ న్యాయస్థానానికి హాజరుకావాలని కోర్టు ఆదేశించింది.

## తిరుగుబాటు కోసమే వియత్నాంకు రాహుల్ గాంధీ.. బీజేపీ ఎంపీ సంచలన ఆరోపణలు

- ప్రభుత్వాన్ని మార్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయన్న సంబిత్ పాత్ర

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వెనుక దేశంలో తిరుగుబాటు సృష్టించే కుట్ర దాగి ఉందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సంచలన ఆరోపణలు చేశారు. నవంబర్ 1న ప్రతిపక్షాలు భారీ నిరసనలకు సిద్ధమవుతున్నాయని, పదేపదే ఆందోళనలు నిర్వహిస్తూ ప్రభుత్వాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి హింస అవసరమని పలువురు నాయకులు చెబుతున్నారంటూ ఆరోపించారు.

**విదేశీ పర్యటనపై తీవ్ర విమర్శలు**

రాహుల్ గాంధీ వియత్నాం పర్యటనను ప్రస్తావించిన సంబిత్ పాత్ర.. దేశంలో ప్రభుత్వాన్ని ఎలా మార్చాలనే అంశంపై జార్జ్ సోరోస్, ఆయన బృందం నుంచి శిక్షణ పొందేందుకే విదేశాలకు వెళ్తున్నారని ఆరోపించారు. దేశాన్ని అస్థిరపరిచేందుకు రాహుల్‌ను ఉపయోగించుకునే కుట్ర జరుగుతోందని, విదేశాల్లో ఆయన జార్జ్ సోరోస్ కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అయితే, ఇలాంటి ప్రయత్నాలకు దేశ ప్రజల మద్దతు లభించదని వ్యాఖ్యానించారు.

శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అల్బేనియా సుప్రీంకోర్టు భవనం తగలబడుతున్న చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారని సంబిత్ పాత్ర విమర్శించారు. భారత్‌లోనూ అలాంటి పరిస్థితులు రావాలని రౌత్ కోరుకుంటున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ వియత్నాం నుంచి తిరిగి వచ్చాక ఏం జరుగుతుందో చూడాలంటూ సంజయ్ రౌత్ హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు.

**దేశ శత్రువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

విజయదశమి ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ దేశ శత్రువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చిన విషయాన్ని సంబిత్ పాత్ర ప్రస్తావించారు. దేశాన్ని ద్వేషించేవారు, రాజ్యాంగ సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసేవారు దేశ శత్రువులేనని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని మార్చడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్న బీజేపీ నేత ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.

### డ్రోన్ల ముప్పునకు చెక్..

## రూ.770 కోట్లతో కొత్త రాడార్లు

సరిహద్దుల్లో డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న ముప్పులను సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత సైన్యం కొత్త రాడార్లను సమకూర్చుకోనుంది. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)తో రూ.770 కోట్ల విలువైన ఒప్పందం కుదుర్చుకుంది. ఇంప్రూవ్డ్ లోలెవల్ లైట్‌వెయిట్ రాడార్ (ఎల్ఎల్ఎల్ఆర్ఐ) వ్యవస్థల కొనుగోలుకు ఈ ఒప్పందం చేసుకుంది. వీటి రాకతో సైన్యం వైమానిక రక్షణ సామర్థ్యం మరింత పెరగనుంది. ఈ రాడార్లతో యుద్ధ విమానాలతో పాటు చిన్న, అతి చిన్న డ్రోన్లను కూడా గుర్తించవచ్చు. గగనతలంలో వాటి కదలికలను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు, గుర్తించిన లక్ష్యాల్లో దేనికి ముందుగా ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయానికి ఈ వ్యవస్థ దోహదపడుతుంది. మానవరహిత వైమానిక వ్యవస్థల (యూఏఎస్) నుంచి ఎదురయ్యే ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు సైన్యానికి ఈ సాంకేతికత ఉపయోగపడనుంది. రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

**దేశీయ రక్షణ రంగానికి ఊతం**

రక్షణ పరికరాల దేశీయ తయారీని ప్రోత్సహించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగానే ఈ కొనుగోలు చేపట్టినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ ఒప్పందంతో బీఈఎల్‌కు పనులు లభించడంతో పాటు దేశీయ రక్షణ పరిశ్రమలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్ఎంఈలు) కూడా అవకాశాలు పెరగనున్నాయి.

గత దశాబ్దంలో భారత రక్షణ ఉత్పత్తుల తయారీలో గణనీయమైన పురోగతి నమోదైంది. 201314లో రూ.4,746 కోట్లుగా ఉన్న రక్షణ ఉత్పత్తుల విలువ 202526 నాటికి రూ.1.78 లక్షల కోట్లకు చేరింది. ఇదే కాలంలో రక్షణ ఎగుమతులు రూ.686 కోట్ల నుంచి రూ.38,424 కోట్లకు పెరిగాయి. ప్రస్తుతం భారత్ తయారు చేస్తున్న రక్షణ పరికరాలు 80కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

**2029 లక్ష్యంగా భారీ ప్రణాళిక**

రక్షణ ఉత్పత్తుల రంగంలో మరింత వృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకుంది. 2029 నాటికి ఏటా రూ.3 లక్షల కోట్ల విలువైన రక్షణ పరికరాలను తయారు చేయడంతో పాటు, రూ.50 వేల కోట్ల ఎగుమతులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయింపులను పెంచుతోంది. 202627 ఆర్థిక సంవత్సరంలో ఈ రంగానికి రూ.29,100.25 కోట్లను కేటాయించింది.

# దేశ శత్రువులను గుర్తించి ఓడించాలి మోదీ పిలుపు..

- ‘దేశమే ప్రథమం’ అంటూ ఐక్యతకు ఆహ్వానం
- సమాజాన్ని విభజించే, భారతీయ సంస్కృతిని ద్వేషించే వారే దేశ శత్రువులని వ్యాఖ్య
- విజయదశమి సందర్భంగా ఢిల్లీలో రావణ దహన కార్యక్రమంలో ప్రసంగం
- శ్రీరాముడి జీవితం సత్యం, ధర్మం, సంకల్పానికి ప్రతీక
- ‘వికసిత్ భారత్’, ‘ఆత్మనిర్భర్ భారత్’ లక్ష్యాల సాధనకు సమష్టి కృషి అవసరం

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:**

దేశ గౌరవాన్ని దెబ్బతీసే శక్తులు, సమాజంలో విభేదాలు సృష్టించే వ్యక్తులు, భారతీయ సంస్కృతిని ద్వేషించే మనస్తత్వం కలిగిన వారిని దేశ శత్రువులుగా గుర్తించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అలాంటి శక్తులను ఎదుర్కొనేందుకు ప్రజలంతా ఐక్యంగా నిలవాలని, ‘దేశమే ప్రథమం’ అనే సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. విజయదశమి సందర్భంగా ఢిల్లీలోని ఐపీ ఎక్స్‌టెన్షన్‌లో నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

‘సియావర్ రామచంద్ర కీ జై’ అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ.. శ్రీరాముడి ఆదర్శాలు భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. రావణుడిని సంహరించినందుకే కాకుండా, మానవాళికి విలువైన జీవన సందేశాలను అందించినందుకు శ్రీరాముడిని ఆరాధిస్తామని చెప్పారు. రాజ్యాధికారం లభిస్తుందన్న ఆనందమైనా, వనవాసానికి వెళ్లాల్సి వచ్చిందన్న బాధైనా ఆయనను ధర్మమార్గం నుంచి తప్పించలేకపోయాయని వివరించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా సత్యం, ధర్మాలనే శ్రీరాముడు అనుసరించారని గుర్తుచేశారు.

**ప్రజా సంక్షేమమే రామరాజ్యం లక్ష్యం**

వనవాసం ముగించుకుని అయోధ్యకు తిరిగి వచ్చిన శ్రీరాముడు నెలకొల్పిన రామరాజ్యం నేటికీ సుపరిపాలనకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రధాని అన్నారు. వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం, సమాన అవకాశాలు కల్పించడం, అధికారం ప్రజలను పాలించడానికి కాకుండా వారి సంక్షేమానికి ఉపయోగపడటమే రామరాజ్య లక్షణాలని వివరించారు. గోస్వామి తులసీదాస్ బోధనలను ప్రస్తావిస్తూ ప్రజలను జనార్దనులుగా భావించాలని, ‘నాగరిక దేవో భవః’ అనే స్ఫూర్తితో పాలన సాగించాలని సూచించారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.



**సొంత సామర్థ్యంపై విశ్వాసం ఉండాలి**

సంక్షోభాలు ఎంత తీవ్రమైనవైనా, సవాళ్లు ఎంత క్లిష్టంగా ఎదురైనా ఇతరులపై ఆధారపడకుండా సొంత సామర్థ్యాన్ని గుర్తించాలని మోదీ సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుని, సంకల్పాన్ని కార్యాచరణగా మార్చినప్పుడే లక్ష్యాలను చేరుకోగలమని చెప్పారు. సముద్రం అడ్డుగా ఉన్నా, లంక దూరంగా ఉన్నా శ్రీరాముడు వెనుకడుగు వేయలేదని గుర్తుచేశారు. ప్రజల సమష్టి శక్తిని కూడగట్టి, వనరులను సద్వినియోగం చేసుకుని అసాధ్యంగా కనిపించిన లక్ష్యాన్ని సాధించారని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, సామర్థ్యంపై నమ్మకం, దృఢ సంకల్పం విజయానికి కీలకమని వివరించారు.

**దేశ ప్రయోజనాల కోసం రాజకీయ ఐక్యత**

దేశం ముందు ‘వికసిత్ భారత్’, ‘ఆత్మనిర్భర్ భారత్’ లక్ష్యాలు ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ, ప్రజాశక్తితో సంక్షేమాన్ని సాధించేందుకు సమష్టి కృషి అవసరమన్నారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో రాజకీయ పార్టీలన్నీ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ గౌరవాన్ని దెబ్బతీసే శక్తులను, సమాజాన్ని విభజించే ప్రయత్నాలను సమష్టిగా ఎదుర్కోవాలని సూచించారు. విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించాలని మోదీ కోరారు. భారతమాత శత్రువులను గుర్తించి ఓడించేందుకు ‘రాష్ట్ర ప్రథమ్’ (దేశమే ప్రథమం) అనే భావనతో ముందుకు సాగాలని అన్నారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రకటించిన ‘రాముడి నుంచి రాష్ట్రం.. దేవుడి నుంచి దేశం’ అనే సంకల్పాన్ని తప్పకుండా సాకారం చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

# భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోం

- యూఎన్ నిపుణుల వ్యాఖ్యలపై రూబియో స్పందన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనల అణచివేతపై యూఎన్ నిపుణుల ఆందోళన
- వారిని నిపుణులుగా కాకుండా భిన్నాభిప్రాయాలు కలిగిన వ్యక్తులుగా అభివర్ణించిన రూబియో
- ప్రజాస్వామ్యంలో నిరసనలు భాగమని వ్యాఖ్య
- శాంతియుత, హింసాత్మక ఆందోళనల మధ్య తేడా ఉందని స్పష్టీకరణ

**వాషింగ్టన్, అక్టోబరు 21:**

భారతదేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసనలపై ఐక్యరాజ్యసమితి నిపుణులు చేసిన వ్యాఖ్యలపై అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో స్పందించారు. వారిని ఐక్యరాజ్యసమితి నిపుణులుగా పరిగణించలేమని, భిన్నమైన అభిప్రాయాలు కలిగిన వ్యక్తులుగా మాత్రమే చూడాలని వ్యాఖ్యానించారు. ప్రజా నిరసనలు ప్రజాస్వామ్యంలో సహజమైన భాగమని పేర్కొన్నారు.

ఇటీవల భారత్‌లో నిరసనల నియంత్రణ తీరుపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని 20 మందికి పైగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల నిపుణులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో రూబియో వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిరసనకారుల పట్ల భారత ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఐక్యరాజ్యసమితి నిపుణులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ అంశంపై అమెరికా వైఖరిని రూబియో వెల్లడించారు.

**భారత్ అంతర్గత రాజకీయాలపై వ్యాఖ్యానించను**

భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోదని రూబియో స్పష్టం చేశారు. భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందని, ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొంటూ, ఆ దేశ దేశీయ రాజకీయాలపై తాను అభిప్రాయాలు వెల్లడించబోనని తెలిపారు. నిరసనల విషయంలో శాంతియుత ఆందోళనలకు, హింసాత్మక ఘటనలకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉందని అన్నారు. యూరప్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రస్తావించిన రూబియో.. అమెరికాలోనూ ప్రతిరోజూ నిరసనలు జరుగుతుంటాయని గుర్తుచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలకు స్థానం ఉన్నప్పటికీ, వాటి స్వరూపాన్ని బట్టి పరిస్థితులను అంచనా వేయాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమైంది.



# విద్యార్థుల నిరసనలు అల్లర్లుగా మారాయి..

- ఫ్రాన్స్ ఘటనలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- సీజేపీ నేతల కస్టడీ కేసు విచారణలో ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యలు
- నిరసనలకు ముందస్తు అనుమతి ఎందుకు అవసరమో వివరించిన ధర్మాసనం
- జెన్-జీకి చెందినవారు కాదంటూ ఇద్దరు నేతల వయసుపై ప్రస్తావన
- ప్రత్యామ్నాయ న్యాయ మార్గాలను ఎందుకు ఆశ్రయించలేదని ప్రశ్నించడంతో పిటిషన్ ఉపసంహరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:**

విద్యార్థుల ఆందోళనలుగా మొదలైన నిరసనలు చివరకు అగ్నిప్రమాదాలు, దోపిడీలకు దారితీసిన ఘటనలు ఫ్రాన్స్‌లో చోటుచేసుకున్నాయని ఢిల్లీ హైకోర్టు ప్రస్తావించింది. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాల కస్టడీకి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. నిరసనలకు ముందస్తు అనుమతి తీసుకోవడం కేవలం ఆందోళనకారులను నియంత్రించడానికి మాత్రమే కాదని, ఇతరులు ఆందోళనల్లోకి ప్రవేశించి పరిస్థితులను అదుపుతప్పించే ప్రమాదాన్ని నివారించడానికి కూడా అవసరమని స్పష్టం చేసింది.

జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం ఈ కేసును విచారించింది. సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాల జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు అంగీకరించింది. అయితే, ఈ విషయంలో సంబంధిత అధికారి విచారణ కోసం వేచి చూడకుండా, ప్రత్యామ్నాయ న్యాయ మార్గాలను ఎందుకు అనుసరించలేదని పిటిషనర్లను ప్రశ్నించింది. దీంతో సీజేపీ నేతలు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.





**జెన్-జీ కాదంటూ వ్యాఖ్యలు**

విచారణ సందర్భంగా సౌరవ్ దాస్ వయసు 27 ఏళ్లు కాగా, అశుతోష్ రాంకా వయసు 31 ఏళ్లని ధర్మాసనం ప్రస్తావించింది. వీరిద్దరూ జెన్‌జీ తరానికి చెందినవారు కారని వ్యాఖ్యానించింది. విద్యార్థుల ఉద్యమంగా ప్రారంభమైన నిరసనల ఉద్దేశం ఆ తర్వాత మారిందని కూడా పేర్కొంది. మరోవైపు, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే హైకోర్టు ఫ్రాన్స్ ఘటనలను ప్రస్తావించడానికి ఒక రోజు ముందు వీడియో సందేశం విడుదల చేశారు. సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలు జైలుకు వెళ్లినా హింసకు పాల్పడలేదని, శాంతియుత నిరసన మార్గాన్నే ఎంచుకున్నారని తెలిపారు. మహాత్మా గాంధీ సత్యాగ్రహాన్ని ప్రస్తావిస్తూ తమ ఉద్యమం అహింసా మార్గానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# కోయంబత్తూర్ పేలుళ్ల దోషులకు పెరోల్.. విజయ్ సర్కారుపై విమర్శలు

- యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న ఐదుగురికి 60 రోజుల పెరోల్
- రాజకీయ లబ్ధి కోసమేనంటూ బీజేపీ ఆరోపణలు
- వ్యక్తిగత, ఆరోగ్య సమస్యల కారణంగా దరఖాస్తు చేసుకున్న దోషులు
- 1998 నాటి పేలుళ్లలో 58 మంది మృతి.. 250 మందికి గాయాలు

**చెన్నై, అక్టోబరు 21:**

తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజకీయ వివాదానికి దారితీసింది. 1998 కోయంబత్తూర్ వరుస బాంబు పేలుళ్ల కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న ఐదుగురికి 60 రోజుల పెరోల్ మంజూరు చేయడంపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. రాజకీయ ప్రయోజనాల కోసం శిక్షపడిన ఉగ్రవాదుల పట్ల ప్రభుత్వం మెతక వైఖరి ప్రదర్శిస్తోందని బీజేపీ విమర్శించింది. అయితే, దీర్ఘకాలంగా జైలులో ఉన్న ఇతర ఖైదీలకు వర్తించే సాధారణ విధానాల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం సమర్థించుకుంటోంది.

పెరోల్ పొందిన వారిలో మహమ్మద్ అన్సారీ, మహమ్మద్ అలీ, మోనప్ప అలియాస్ మహమ్మద్ హసన్, మహమ్మద్ అజమ్, నవాబ్ ఖాన్ ఉన్నారు. వీరి వయస్సు 46 నుంచి 55 ఏళ్ల మధ్య ఉంటుంది. వ్యక్తిగత అవసరాలు, ఆరోగ్య సమస్యలను కారణాలుగా చూపుతూ వారు పెరోల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నిర్ణయంపై టీవీకే ఎమ్మెల్యే వీఎంఎస్ ముస్తఫా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు, బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీని లక్ష్యంగా చేసుకుని జరిగిన పేలుళ్ల కేసులో దోషులకు ఇలాంటి వెసులుబాటు కల్పించడం సరికాదని బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**19 పేలుళ్లు.. 58 మంది మృతి**

1998 ఫిబ్రవరి 14న అప్పటి బీజేపీ అధ్యక్షుడు ఎల్‌కే అద్వానీ కోయంబత్తూర్‌లోని ఆర్ఎస్ పురంలో ఎన్నికల సభలో పాల్గొనాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అదే రోజు సాయంత్రం నగరంలో వరుస బాంబు పేలుళ్లు సంభవించాయి. కోయంబత్తూర్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రి, రైల్వే స్టేషన్‌తోపాటు పూంపుహార్ టౌన్ హాల్, ఉక్కడం చేపల మార్కెట్, కరుణానిధి నగర్ తదితర ప్రాంతాల్లో పేలుళ్లు జరిగాయి. ఫిబ్రవరి 15, 16 తేదీల్లోనూ పేలుళ్లు కొనసాగాయి.



మొత్తం 19 పేలుళ్లలో 58 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 250 మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సుమారు రూ.4.37 కోట్లుగా నమోదైంది. దర్యాప్తులో అల్ ఉమ్మా సంస్థ ఈ దాడులకు పాల్పడినట్లు తేలింది. ఎస్ఏ బాషా ఈ సంస్థను స్థాపించగా, ఆయన 2024లో మరణించారు. కేసులో మొత్తం 168 మందిని అరెస్టు చేయగా, 158 మందికి శిక్షలు పడ్డాయి. వారిలో సుమారు 40 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. తాజా పెరోల్ నిర్ణయంతో ఈ పాత కేసు మరోసారి తమిళనాడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖ అండగా ఉంటాయి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి, రాజముద్ర న్యూస్:** విధి నిర్వహణలో దేశ రక్షణ, అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి స్ఫూర్తి, విలువలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీసు ఫ్లాగ్ డే) సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్రతో కలిసి కలెక్టర్ పుష్పగుచ్ఛాలు సమర్పించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందాలంటే శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశ అంతర్గత భద్రతలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, వారు చూపిన ధైర్యం, కర్తవ్యనిష్ఠ, సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కామారెడ్డి జిల్లా నుంచి ఇప్పటివరకు ఏడుగురు పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అమరులయ్యారని గుర్తుచేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఎదురైతే ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు.పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించే సంస్మరణ కార్యక్రమాలు సమాజంలో దేశభక్తి, సేవాభావం, విధి పట్ల నిబద్ధతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, డీఎస్పీలు ఎస్. మధుసూదన్, పి. విట్టల్ రెడ్డి, ఎస్. శ్రీనివాసరావు, గట్టుమల్లు, ఉదయ్ భాస్కర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం, మరణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలి

- డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి డిమాండ్
- జవహర్ నగర్ డంపింగ్ యార్డు విషవాయువుల మహమ్మారికి అమాయక ప్రాణం బలీ
- భయం, ఆర్థిక ఇబ్బందులతో రాంకీ సంస్థపై పోలీసు కేసుకు అంగీకరించని కుటుంబ సభ్యులు



**జవహర్ నగర్, రాజముద్ర న్యూస్:** జవహర్నగర్ రాంకీ డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులు, వరుసగా సంభవిస్తున్న మరణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, విషవాయువుల కారణంగానే మరణాలు సంభవిస్తున్నాయనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ ఆరోపణలపై శాస్త్రీయంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. కీసర సర్కిల్ పరిధిలోని జవహర్నగర్ జీహెచ్ఎంసీ ప్రాంతం, ఈస్ట్ నందమూరి నగర్, గబ్బిలాలపేటకు చెందిన మహ్మద్ సలీం (40) మంగళవారం తెల్లవారుజామున శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో మృతిచెందినట్లు షేక్ షావలి, జేఏసీ కన్వీనర్లు మహ్మద్ జావేద్, వైఎస్సార్ నగర్కు చెందిన శారద పేర్కొన్నారు. బుధవారం మృతుడి కుటుంబానికి సంతాపం తెలిపారు. సలీం మృతికి డంపింగ్ యార్డు నుంచి వెలువడే వాయువులే కారణమా అనే అంశంపై అధికారిక విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇటీవల వరుసగా సంభవిస్తున్న మరణాలపై డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల ప్రజలకు అనేక సందేహాలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గుర్తుచేశారు. అంబేద్కర్ నగర్ చెందిన డి.అరుణ, గబ్బిలాలపేట గాదరి సోమయ్య, వైయస్సార్ నగర్ బొల్లం క్రిష్ణా లాంటివారు శ్వాస సంభందింత సమస్యలతో కన్ను మూశారని ఆరోపించారు. మృతుడు సలీంకు ఎలాంటి చెడు అలవాట్లు లేవని, వ్యాపారం చేసుకుంటూ భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. సుమారు రెండు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం గద్వాల జిల్లా, గట్టు మండలం, గొల్లపల్లి గ్రామం (గొర్లకాం) నుంచి జవహర్ నగర్ ప్రాంతానికి వలస వచ్చి స్థిరపడ్డాడని అన్నారు. గత రెండు, మూడు నెలలుగా రాంకీ డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న తీవ్ర దుర్వాసన, అర్ధరాత్రి పూట వెలువడే విష వాయువులు, పొగలతో ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉందని, భరించలేని దుర్గంధంతో రాత్రంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు వాపోయారని అన్నారు. ప్రజల నుంచి సందేహాలు, అనుమానాలు వ్యక్తమవుతున్న క్రమంలో ప్రజా ఆరోగ్యం, వరుసగా సంభవిస్తున్న అసహజ మరణాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రాంకీ చెత్త డంపింగ్ యార్డును జవహర్ నగర్ ప్రాంతం నుంచి శాశ్వతంగా తొలగించే చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే, ఎంపీ, డిసిసి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ఎలాంటి మీనవేశాలు లెక్కించకుండా, ప్రజల ప్రాణాలు హరిస్తున్న రాంకీ డంపింగ్ యార్డును బేషరతుగా ఎత్తివేతకు, గ్రేటర్ హైదరాబాద్ నుంచి జవహర్ నగర్ కు చెత్త తరలింపును వెంటనే నిలిపివేసేలా ఐక్యంగా స్పందించాలని కోరారు. మృతుడు మహ్మద్ సలీం కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి, అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాంకీ సంస్థ నుండి వెలువడుతున్న విష వాయిలు, దుర్వాసనలపై అకాల మరణానికి గురైన బాధిత సలీం కుటుంబ సభ్యులచేత వైద్య, పోలీసు శాఖల ద్వారా వాస్తవాలు నిగ్గు తేల్చడానికి గాలీ, నీరు, భూమి నాణ్యతపై పరిక్షలు చేయించేలా కేసు నమోదు చేయించి, విచారణ జరిపించాలన్నారు. కానీ బాధిత కుటుంబీకులు భయం, ఆర్థిక సమస్యలు, బంధువుల ఆందోళనల నేపథ్యంలో పోస్టుమార్టం, పోలీసు కేసు లాంటి వాటికి అంగీకరించలేకపోయారని తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు సమిష్టి కృషి చేయాలి

- మొదటి ప్రాధాన్యత ఓట్లు తోనే విజయం సాధించాలి
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, రాజముద్ర న్యూస్:**
ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార ప్రణాళిక పట్టభద్రులను కలవడం పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి, సర్వోత్తమరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరు అయిన ఈ సమావేశంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలను అభ్యర్థి గెలుపు ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులన్నీ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు సూచించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలు ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేసి పార్టీ విజయానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట, జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు,వివిధ మండలాల పార్టీ బాధ్యులు, దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, వనమాల సూరిబాబు, అన్నవరపు నాగేంద్రరావు, సోషల్ మీడియా బాధ్యులు రషీద్, పట్టభద్రులు గట్ల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

- అమరవీరులకు నివాళులు అర్పించిన కలెక్టర్ దివాకర టి.ఎస్



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వర్తించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితోనే సమాజంలో శాంతిభద్రతలు, సౌభ్రాతృత్వం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా బుధవారం ఖమ్మం జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లోని పరేడ్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్, పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. మొదట పోలీసు సాయుధ బలగాలు పరేడ్ నిర్వహించి గౌరవ వందనం సమర్పించగా, అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 155 మంది పోలీసు అమరవీరుల పేర్లను ఏఆర్ అదనపు డీసీపీ కుమారస్వామి చదివి వినిపించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను కలెక్టర్, పోలీస్ కమిషనర్ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో సైన్యం, ప్రజల రక్షణలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పోలీసు సిబ్బంది నిబద్ధత, సేవా తత్పరత, త్యాగాలు శాంతిభద్రతల పరిరక్షణకు పునాదులని పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు అండగా నిలుస్తూ సహకరిస్తున్న వారి కుటుంబ సభ్యుల సేవలు, త్యాగాలను కూడా గుర్తించాలని అన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, నూతన తరహా నేరాలు సమాజానికి సవాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. వీటిని సమర్థవంతంగా అరికట్టేందుకు తెలంగాణ పోలీసు శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నవరాత్రి వేడుకలు



**కుత్బుల్లాపూర్, రాజముద్ర న్యూస్:** కొంపల్లి డివిజన్ ఫాక్స్ సాగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకులు వాస శ్రీధర్ శర్మ, డి. విజయ్ శర్మల ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి పంచామృత, ఫల అభిషేకాలు, విశేష అలంకరణలు, లలితా సహస్రనామ పారాయణం, కుంకుమ పూజలు, చండీ హోమం మరియు అఖండ అన్న సమారాధన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజైన విజయదశమి సందర్భంగా సంప్రదాయబద్ధంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆలయ కమిటీ అధ్యక్షులు నార్ల జగదీష్ గుప్తా, ఉపాధ్యక్షులు డి. ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి. హరి వెంకట గోపాల్, సంయుక్త కార్యదర్శి ఇ. భీమేష్, కోశాధికారి యం. రాజశేఖర్, కార్యనిర్వాహకులు ఏ. మహేష్, కె. వరప్రసాద్, నాగరాజు, రామకృష్ణ, బి. శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## ఇబ్రహీంపల్లిలో ఘనంగా విజయదశమి వేడుకలు

పాల్గొన్న కౌన్సిలర్ పైండ్ల మసూదన్ రెడ్డి



**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** చేవెళ్ల మున్సిపల్ 11 వ వార్డు ఇబ్రహీంపల్లి లో మంగళవారం అంగరంగ వైభవంగా విజయదశమి ( దసరా పండుగ ) వేడుకలు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది వార్డులోని మహిళలంతా కలిసి బతుకమ్మ, దుర్గామాత పాటలతో కోలాటాలు ఆడుతూ ఎంతో చూడముచ్చటగా కొనసాగింది.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో బుధవారం రోజున సిద్ధం పెంటయ్య లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లుకు గ్రామ సర్పంచ్ మనిషా రామస్వామి భూమి పూజ చేసి ముగ్గు పోశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యాల రాజు, వార్డ్ మెంబర్ గజ్జల శ్యామల, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుంపల బాలరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు



**కామారెడ్డి, రాజముద్ర న్యూస్:** కామారెడ్డి జిల్లా మండల కేంద్రాలలో ప్రతి గ్రామాలలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు కామారెడ్డి జిల్లాకేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ షబ్బీర్ అలీ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన లేజర్ షో, బాణసంచా ప్రదర్శన, రావణ దహన కార్యక్రమాలను ఆయన వీక్షించారు. దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి.
ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దసరా ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



# మనం రోజూ పాటించే ఈ అలవాట్లు గుండె ఆరోగ్యాన్ని ఎలా దెబ్బ తీస్తాయో తెలుసా..?



మనం హాని కలిగించవు అనుకునే అనేక అంశాలు గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. మనకు హాని చేయవు అని అనిపించే అలవాట్లు మన ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపుతాయి. ఆహారం తీసుకునే విషయంలో మనం చేసే పొరపాట్లు, నిద్రించే సమయంలో చేసే పొరపాట్లు, మన దినచర్యలో మనం చేసే పొరపాట్లు మన గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కానీ ఈ అలవాట్లను మనం చాలా తేలికగా తీసుకుంటాం. ఈ అలవాట్ల కారణంగా మన గుండె ఆరోగ్యం దెబ్బతింటుందన్న సంగతి కూడా మనలో చాలా మందికి తెలియదు. మన రోజువారి అలవాట్లు అసలు మన గుండె ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తాయో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## నిద్ర..

మన శరీరం, మనసు పనిచేయడానికి నిద్ర చాలా అవసరం. రోజూ తగినంత నిద్రించకపోవడం వల్ల రక్తపోటు, శరీర బరువు పెరగడం, మానసిక ప్రశాంతత లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. రక్తపోటు పెరగడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక రోజూ తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. రోజుకు 6 నుండి 8 గంటల పాటు నాణ్యమైన నిద్రపోవడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇక మారిన జీవనశైలి కారణంగా చాలా మంది రోజంతా కూర్చొని ఉద్యోగాలు చేస్తున్నారు. కుర్చీలో అయినా, డ్రైవింగ్ సీట్ లో అయినా, సోఫాలో అయినా ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల హృదయ ఆరోగ్యం దెబ్బతింటుంది. పగటిపూట ఎక్కువ సమయం కూర్చొనే వారిలో హృదయ సంబంధ వ్యాధులు ఎక్కువగా వస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక గుండె ఆరోగ్యం దెబ్బతినడానికి ఒత్తిడి కూడా ఒక ముఖ్యకారణం.

## ఒత్తిడి..

దీర్ఘకాలిక ఒత్తిడి గుండె ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. ఒత్తిడి కారణంగా ఛాతిలో నొప్పి, మానసిక సమస్యలు, గుండె జబ్బులు, పేగుల ఆరోగ్యం దెబ్బతినడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. కనుక ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. యోగా, శ్వాస వ్యాయామాలు, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే మన ఆహార అలవాట్లు కూడా గుండెపై ఒత్తిడి కలిగేలా చేస్తాయి. కెఫిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు, చక్కెర ఉండే ఆహారాలను తీసుకోవడంతో పాటు అల్పాహారాన్ని తీసుకోకపోవడం, వేగంగా భోజనం చేయడం వంటి అలవాట్లు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు చెబుతున్నారు.

## ఇతరుల ఆరోగ్యమేనా..?

అంతేకాకుండా మనం ఎల్లప్పుడూ అందరి కోసం కాకుండా మన శరీర ఆరోగ్యం కోసం కూడా ఆలోచించాలి. కొందరు తమ ఆరోగ్యం కంటే ఇతరుల గురించి ఎక్కువగా ఆలోచిస్తూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి అనారోగ్యానికి గురి అవుతారు.

కనుక ఇతరులు, కుటుంబ సభ్యుల గురించి ఆలోచించడంతో పాటు మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా మనం హాని కలగవు అని భావించే చిన్న చిన్న విషయాలే మన హృదయ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కనుక ఈ అలవాట్లను మానుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.



### ఈ ఆహారం తిన్నారంటే

# ఫుల్ ఎనర్జీ..

ప్రతి ఒక్కరూ శరీరం దృఢంగా, ఎనర్జీ లెవెల్స్ తగ్గకుండా ఉండాలని కోరుకుంటారు. కానీ, ఈ బిజీ లైఫ్ స్టైల్, ఆహారపు అలవాట్లు, పొల్యూషన్ కారణంగా శరీరం చాలా బలహీనపడుతుంది. చాలా మంది మెట్లు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు, ఎక్కువ సేపు ఏదైనా పని చేసినప్పుడు త్వరగా అలసిపోతుంటారు. శరీరం త్వరగా అలసిపోకుండా రోజంతా మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## 1. తృణధాన్యాలు:

బ్రౌన్ రైస్, రాగులు, ఓట్స్, జొన్నలు వంటి తృణధాన్యాల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇవి రక్తంలోని చక్కెర స్థాయిని స్థిరంగా ఉంచి, మీకు ఎనర్జీ లెవెల్స్ అందిస్తాయి.

## 2. డ్రై ఫ్రూట్స్, విత్తనాలు:

బాదం, వాల్‌నట్స్, చియా విత్తనాలు, గుమ్మడి గింజల్లో మ్యెగ్నిషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడును చురుగ్గా ఉంచి అలసట రానివ్వవు.

## 3. గుడ్లు:

గుడ్లలో ఉండే 'ల్యూసిన్' అనే అమినో యాసిడ్ కణాలకు శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మిమ్మల్ని రోజంతా ఎనర్జీగా ఉండేలా చేస్తాయి.

## 4. పెరుగు:

పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. జీర్ణక్రియ బాగుంటే శరీంలో తక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది. దీనివల్ల మీరు వెంటనే అలసిపోకుండా ఉంటారు.

## 5.అరటిపండ్లు:

అరటిపండులో గ్లూకోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్ వంటి సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు పొటాషియం కూడా ఎక్కువగా ఉంటుంది. కండరాల పనితీరు మెరుగ్గా ఉంచడానికి దోహదపడుతుంది.

# కడుపులో మంట, గ్యాస్ తగ్గడానికి తీసుకోవాల్సిన ఆహారమిదే..

కడుపులో మంట అనేది మనం తీసుకునే ఆహారం, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. కడుపులో మంట కంట్రోల్ చేసేందుకు అప్పటికప్పుడు ఎన్నో రకాల మందులు, సిరప్‌లు తీసుకుంటుంటారు. మంచి ఆహారం తీసుకుంటే ఎలాంటి కడుపు మంట ఉండదని వైద్య నిపుణులు చెబుతున్నారు.

మజ్జిగ: మజ్జిగలో కొంచెం వాము లేదా జీలకర్ర పొడి కలుపుకొని తాగితే కడుపు మంట తగ్గి చల్లగా అనిపిస్తుంది. ఇందులో ఉండే లాక్టిక్ యాసిడ్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

- చల్లని పాలు: ఒక గ్లాసు చల్లని పాలు చక్కెర లేకుండా తాగితే కడుపులో ఉపశమనం కలుగుతుంది.
- కొబ్బరి నీళ్లు: ఇందులో ఉండే పొటాషియం శరీరంలోని ఆమ్లతత్వాన్ని తగ్గించి, పీహెచ్ స్థాయిని సమతుల్యం చేస్తాయి.
- అరటిపండు: ఇది సహజ సిద్ధమైన 'యాంటాసిడ్' లా పనిచేస్తుంది. పండిన అరటిపండు ఇంకా మంచిది.
- పుచ్చకాయ: ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచి మంట తగ్గిస్తుంది.
- సోంపు: భోజనం తర్వాత కొద్దిగా సోంపు గింజలు నమలడం వల్ల గ్యాస్, మంట తగ్గుతుంది
- అల్లం టీ: ఇందులో యంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. చిన్న అల్లం ముక్కను నీటిలో మరిగించి తాగితే ఉపశమనం కలుగుతుంది.
- తులసి ఆకులు: రోజూ రెండు, మూడు తులసి ఆకులు నమలడం వల్ల కడుపులో ఆమ్ల స్థాయి తగ్గుతుంది.





# రాత్రి పడుకునే ముందు నీళ్లు తాగడం మంచి అలవాటేనా?

రాత్రి పడుకునే ముందు నీళ్లు తాగే అలవాటు చాలా మందికి ఉంటుంది. నీరు ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. రోజూ సరిపడా నీరు తాగితే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కానీ పడుకునే ముందు నీరు తాగడం మంచిదా? కాదా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. నిజానికి ఈ అలవాటుకు కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, జాగ్రత్తలు తీసుకోకపోతే నిద్రకు అంతరాయం కలగొచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే పడుకునే ముందు నీరు తాగితే కలిగే లాభాలు ఏమిటి? ఎక్కువగా తాగితే వచ్చే సమస్యలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

## పడుకునే ముందు నీరు తాగడం..

పడుకునే ముందు నీరు తాగితే శరీరంలోని విష పదార్థాలు బయటకు వెళ్లడానికి సహాయపడుతుంది. రక్తప్రసరణ మెరుగుపడుతుంది. శరీరం చల్లబడుతుంది, మంచి నిద్ర వస్తుంది. గోరువెచ్చని నీరు తాగితే కండరాల నొప్పులు తగ్గుతాయి, జీర్ణక్రియ బాగా జరుగుతుంది. నిమ్మరసం కలిపిన నీరు తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది, చర్మానికి మెరుపు వస్తుంది.

## ఎక్కువ నీరు తాగితే వచ్చే సమస్యలు..

పడుకునే ముందు ఎక్కువగా నీరు తాగితే రాత్రిపూట తరచూ మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల నిద్ర భంగం కలుగుతుంది. సరైన నిద్ర లేకపోతే అలసట, తలనొప్పి, ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. ఇది దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నిపుణుల సూచనలివే..

- నీరు తాగిన వెంటనే నిద్రపోవడం మంచిది కాదు.
- పడుకునే ముందు కనీసం 1--2 గంటల ముందు నీరు తాగడం మంచిది.
- రాత్రి భోజనం చేసిన కొంతసేపటి తర్వాత నీరు తాగితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది.
- దాహం వేస్తే ఎక్కువ నీరు తాగడం కాకుండా కొద్దిగా సిప్ తీసుకోవడం మంచిది.
- నీరు ఆరోగ్యానికి ఎంతో అవసరం. కానీ పడుకునే ముందు నీరు తాగేటప్పుడు సరైన సమయం, పరిమితి పాటిస్తేనే మంచి ఫలితం ఉంటుంది. అలా చేస్తే ఆరోగ్యం కూడా బాగుంటుంది, అలాగే ప్రశాంతమైన నిద్ర పడుతుంది.



# రోజంతా హెడ్‌ఫోన్స్ పెట్టుకుంటున్నారా?

ఈ రోజుల్లో చాలా మంది గంటల తరబడి హెడ్‌ఫోన్స్ లేదా ఇయర్‌ఫోన్స్ ఉపయోగిస్తున్నారు. మొబైల్, ల్యాప్‌టాప్, కాల్స్, మీటింగ్స్, పాటలు వినడం... ఇలా హెడ్‌ఫోన్స్ రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. కానీ ఎక్కువసేపు హెడ్‌ఫోన్స్ వాడితే చెవుల ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది.

ఆరోగ్య నిపుణుల ప్రకారం, అధిక వాల్యూమ్‌లో పాటలు వినడం, నాణ్యత లేని ఇయర్‌ఫోన్స్ వాడటం, గంటల తరబడి హెడ్‌ఫోన్స్ వాడడం వల్ల వినికిడి శక్తి క్రమంగా తగ్గే ప్రమాదం ఉంది. చాలాసార్లు మొదటి లక్షణాలను మనం పట్టించుకోం.. కానీ చెవి నొప్పి, బరువుగా అనిపించడం, చిన్న శబ్దం కూడా ఇబ్బందిగా అనిపించడం లాంటివి భవిష్యత్తులో వచ్చే సమస్యలకు సంకేతాలు కావొచ్చు.

## ఏం చేయాలి?

- నిపుణుల ప్రకారం, హెడ్‌ఫోన్స్‌ను సరైన విధంగా ఉపయోగించడం చాలా ముఖ్యం.
- ఎప్పుడూ మితమైన వాల్యూమ్‌లో పాటలు లేదా కాల్స్ వినండి.
- హెడ్‌ఫోన్స్ ఎక్కువసేపు వాడకుండా మధ్య మధ్యలో విరామం తీసుకోవాలి.
- చెవులకు ఒత్తిడి కలిగించని, మంచి నాణ్యత గల హెడ్‌ఫోన్స్ ఎంచుకోవాలి.
- చెవులను శుభ్రంగా ఉంచుకోండి. కానీ పదునైన వస్తువులతో శుభ్రం చేయొద్దు.
- అవసరం లేని సమయంలో హెడ్‌ఫోన్స్ తీసేసి చెవులకు విశ్రాంతి ఇవ్వండి.
- ఏదైనా అసౌకర్యం ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.
- చెవులను నిర్లక్ష్యం చేస్తే వచ్చే సమస్యలివే..
- చెవులపై శ్రద్ధ పెట్టకపోతే వినికిడి లోపం వచ్చే అవకాశం ఉంది.
- చెవుల్లో రింగింగ్ శబ్దం.. ❖ నొప్పి లేదా బరువుగా అనిపించడం..
- చెవి ఇన్ఫెక్షన్లు.. ❖ నిద్ర, ఏకాగ్రతపై ప్రభావం..

## ముఖ్య సూచనలు..

- అధిక వాల్యూమ్‌లో పాటలు వినొద్దు.
- గంటకు ఒకసారి హెడ్‌ఫోన్స్ నుంచి విరామం తీసుకోండి.
- చెవులను పొడిగా, శుభ్రంగా ఉంచండి.
- దెబ్బతిన్న ఇయర్‌ఫోన్స్ వాడొద్దు.
- సమస్య ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి.



# భువనేశ్వర్ రీఎంట్రీకి కారణం అదే!

## అసలు విషయం బయటపెట్టిన శ్రేయస్..!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 21 :** టీమిండియా సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ సుదీర్ఘ విరామం తర్వాత భారత టీ20 జట్టులోకి అడుగుపెట్టాడు. సరిగ్గా నాలుగేళ్ల తర్వాత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన భువీ, న్యూజిలాండ్‌తో జరగనున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ఎంపికయ్యాడు. అంతకుముందు బెంగళూరు వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన చివరి టీ20లో అవకాశం లభించినప్పటికీ వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడంతో బౌలింగ్ చేసే అవకాశం రాలేదు. దీంతో కివీస్‌తో జరిగే తొలి టీ20తోనే అతడి అసలైన రీఎంట్రీ ఉండనుంది. భువనేశ్వర్‌ను తిరిగి జట్టులోకి ఎంపిక చేయడానికి గల అసలు కారణాలను టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తాజాగా మీడియాతో పంచుకున్నాడు. గత కొంతకాలంగా భారత బౌలింగ్ విభాగంలో అనుభవజ్ఞులైన ఆటగాళ్ల కొరత వేధించిందని, భువీ రాకతో ఆ లోటు పూర్తిగా భర్తీ అవుతుందని అయ్యర్ స్పష్టం చేశాడు. “మా జట్టులో చాలా మంది యువ పేసర్లు ఉన్నారు. అయితే పవర్‌ప్లేలో, డెత్ ఓవర్లలో ప్రత్యర్థిపై ఎలా ఆధిపత్యం చెలాయించాలనే అనుభవం భువనేశ్వర్‌కు మెండుగా ఉంది. గత రెండు ఐపీఎల్ సీజన్లలో అతను అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అందుకే పేస్ విభాగానికి అనుభవం అవసరమనే ఉద్దేశంతోనే అతన్ని ఎంపిక చేశాం” అని శ్రేయస్ అయ్యర్ కొనియాడారు. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్ గతంలో ఫామ్ కోల్పోవడంతో పాటు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించే క్రమంలో జట్టుకు దూరమయ్యాడు. అయితే దేశవాళీ క్రికెట్, ఐపీఎల్‌లో తన నిలకడైన ప్రదర్శనను కొనసాగించి మళ్లీ సెలక్టర్ల నమ్మకాన్ని చూరగొన్నాడు. ప్రస్తుత న్యూజిలాండ్ పర్యటనకు ఎంపిక చేసిన జట్టులో నలుగురు స్పెషలిస్ట్ పేసర్లు, ఇద్దరు పేస్ ఆల్‌రౌండర్లు ఉన్నప్పటికీ.. కొత్త బంతితో స్వింగ్ రాబట్టడంలో సిద్ధహస్తుడైన భువీ ప్రదర్శనపైనే అందరి దృష్టి నిలిచింది. ఈ సిరీస్‌లో భువనేశ్వర్ రాణించడం ద్వారా తన అంతర్జాతీయ కెరీర్‌ను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంది.

# 18 ఏళ్ల రికార్డు బద్దలు

## బౌలర్‌గా వచ్చి బ్యాటింగ్‌లో అదరగొట్టిన సైమన్ హార్మర్!

**గెబార్హా, అక్టోబర్ 21 :** కొన్నిసార్లు కేవలం బౌలింగ్ చేయాల్సిన వారే బ్యాట్‌తో విధ్వంసం సృష్టిస్తుంటారు. సరిగ్గా అలాంటి అద్భుతమే ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో చోటుచేసుకుంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఆఫ్ స్పిన్నర్ సైమన్ హార్మర్ బ్యాటింగ్‌తో అద్భుత ప్రదర్శన చేశాడు. ఏకంగా 18 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గెబార్హాలోని సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో హార్మర్ 82 పరుగులు చేసి డేల్ స్టెయిన్ పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు. తొలి టెస్టులో విజయం సాధించిన ఆస్ట్రేలియా 1-0 ఆధిక్యంలో కొనసాగుతుండగా, రెండో టెస్టులో సఫారీలు అద్భుత పోరాటంతో మ్యాచ్‌ను రంజుగా మార్చారు. మ్యాచ్ మూడో రోజు సైమన్ హార్మర్ కేవలం 91 బంతుల్లోనే 10 ఫోర్లు, 1 సిక్సర్‌తో ఉప్పొంగిపోయి 82 పరుగులు సాధించాడు. టెస్టుల్లో ఆస్ట్రేలియాపై 9వ స్థానంలో లేదా అంతకంటే దిగువన బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా ఆటగాళ్లలో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నిలిచింది. గతంలో 2008 మెల్‌బోర్న్ టెస్టులో డేల్ స్టెయిన్ చేసిన 76 పరుగులే అత్యధికంగా ఉండేది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 110 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ తరుణంలో కెప్టెన్ టెంబా బవుమా, మార్కో జాన్సెన్ (85) జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 132 పరుగులు జోడించారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన సైమన్ హార్మర్.. కెప్టెన్ బవుమాతో కలిసి ఎనిమిదో వికెట్‌కు అద్భుతమైన 183 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దక్షిణాఫ్రికా టెస్టు చరిత్రలో ఎనిమిదో వికెట్ లేదా అంతకంటే దిగువన నమోదైన అత్యుత్తమ భాగస్వామ్యాల్లో ఇది రెండోది కావడం విశేషం.

### కెప్టెన్ బవుమా మారథాన్ ఇన్నింగ్స్:

మరోవైపు దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా అన్ని ఒత్తిళ్లను ఎదుర్కొంటూ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 334 బంతుల్లో 18 ఫోర్లు, 1 సిక్సర్‌తో ఏకంగా 179 పరుగులు సాధించాడు. తొలి రోజు స్వల్ప స్కోరుకే వికెట్లు కోల్పోయిన దశలో బాధ్యతాయుత ఆటతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. సెంచరీ దిశగా సాగిన హార్మర్.. లబుషేన్ బౌలింగ్‌లో ఔట్ కాగా, అనంతరం బవుమా కూడా పెవిలియన్ చేరడంతో దక్షిణాఫ్రికా తమ తొలి ఇన్నింగ్స్‌ను 425/9 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 1 వికెట్ కోల్పోయి 3 పరుగులు చేసింది. సఫారీ పేసర్ కగిసో రబాడా నిక్ మ్యాడిన్సన్‌ను డకౌట్‌గా వెనక్కి పంపాడు. ఈ మ్యాచ్‌లో సఫారీ ఆటగాళ్ల పోరుతో టెస్టు సిరీస్ మరింత రసవత్తరంగా మారింది.



# భారత్ ఖాతాలో 54 పతకాలు!

## పారా ఆసియా క్రీడల్లో పతకాల పంట..

- 14 స్వర్ణాలు, 20 రజతాలు, 20 కాంస్యాలతో భారత అథ్లెట్ల జోరు
- 100, 200 మీటర్ల పరుగులో రెండు స్వర్ణాలు సాధించిన సిమ్రాన్
- పురుషుల 100 మీటర్ల టీ47 విభాగంలో దిలీప్‌కు పసిడి
- 400 మీటర్ల పరుగులో అకీరా నందన్ బానోతుకు రజతం
- పతకాల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతున్న భారత్





**జపాన్, అక్టోబర్ 21 :** పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. జపాన్ వేదికగా జరుగుతున్న పోటీల్లో అద్భుత ప్రదర్శనతో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను సాధిస్తూ సత్తా చాటుతున్నారు. తాజాగా భారత పారా అథ్లెట్ సిమ్రాన్ మరో స్వర్ణ పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. మహిళల టీ12 విభాగం 100 మీటర్ల పరుగులో విజేతగా నిలిచి పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. మంగళవారం జరిగిన 200 మీటర్ల పరుగులోనూ స్వర్ణం సాధించిన సిమ్రాన్ వరుసగా రెండు పసిడి పతకాలు గెలుచుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మరోవైపు పురుషుల టీ47 విభాగంలో దిలీప్ స్వర్ణం సాధించగా, 400 మీటర్ల పరుగులో అకీరా నందన్ బానోతు రజత పతకాన్ని అందుకున్నాడు. దీంతో భారత పతకాల సంఖ్య 54కు చేరుకుంది.

### రెండు స్వర్ణాలతో మెరిసిన సిమ్రాన్

పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ సిమ్రాన్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. మహిళల టీ12 విభాగంలో 100 మీటర్ల పరుగులో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి స్వర్ణ పతకాన్ని సాధించింది. అంతకుముందు మంగళవారం జరిగిన 200 మీటర్ల పరుగులోనూ పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. ఒకే క్రీడా పోటీల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించి భారత పతకాల సంఖ్యను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. రెండు విభిన్న దూరాల పరుగుల్లో విజేతగా నిలిచి తన ప్రతిభను చాటుకుంది.

### దిలీప్‌కు పసిడి.. భారత్‌కు మరో స్వర్ణం

పురుషుల టీ47 విభాగం 100 మీటర్ల స్ప్రింట్ పోటీలో భారత అథ్లెట్ దిలీప్ సత్తా చాటాడు. వేగవంతమైన పరుగుతో ప్రత్యర్థులను అధిగమించి స్వర్ణ పతకాన్ని సాధించాడు. కీలకమైన స్ప్రింట్ విభాగంలో దిలీప్ విజయం భారత పతకాల ఖాతాలో మరో పసిడిని చేర్చింది. పురుషుల అథ్లెటిక్స్ విభాగంలో భారత క్రీడాకారుల ప్రతిభకు ఈ విజయం మరో నిదర్శనంగా నిలిచింది.

### అకీరా నందన్ బానోతుకు రజతం

పురుషుల 400 మీటర్ల టీ35/38 విభాగంలో భారత అథ్లెట్ అకీరా నందన్ బానోతు రజత పతకాన్ని సాధించాడు. నిర్ణీత దూరాన్ని 51.25 సెకన్లలో పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచాడు. స్వర్ణ పతకం చేజారినప్పటికీ రజతంతో భారత పతకాల సంఖ్యను మరింత పెంచాడు. భారత అథ్లెట్లు స్ప్రింట్‌తోపాటు ఇతర పరుగుల విభాగాల్లోనూ పతకాలు సాధిస్తూ తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు.

### 54 పతకాలతో నాలుగో స్థానంలో భారత్

తాజా ఫలితాలతో భారత పతకాల సంఖ్య 54కు చేరుకుంది. ఇందులో 14 స్వర్ణాలు, 20 రజతాలు, 20 కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ ప్రదర్శనతో భారత్ పతకాల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో భారత క్రీడాకారులు సాధిస్తున్న విజయాలు పతకాల సంఖ్య పెరగడానికి దోహదపడుతున్నాయి. ముఖ్యంగా సిమ్రాన్ రెండు స్వర్ణాలు సాధించడం, దిలీప్ పసిడి గెలవడం, అకీరా నందన్ బానోతు రజతం అందుకోవడం భారత బృందానికి కీలక విజయాలుగా నిలిచాయి.

### పతకాల వేటలో భారత అథ్లెట్ల సత్తా

జపాన్ వేదికగా జరుగుతున్న పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు తమ పట్టుదల, ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. శారీరక సవాళ్లను అధిగమిస్తూ అంతర్జాతీయ వేదికపై దేశానికి పతకాలు అందిస్తున్నారు. ఇప్పటివరకు సాధించిన 54 పతకాలతో భారత్ పతకాల పట్టికలో తొలి నాలుగు స్థానాల్లో నిలవడం విశేషం. రానున్న పోటీల్లోనూ భారత అథ్లెట్లు ఇదే జోరు కొనసాగిస్తే పతకాల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

# జింబాబ్వేపై భారత్ ఘన విజయం

## 3-0తో సిరీస్ క్లీన్ స్వీప్!



**రాయ్‌పూర్, అక్టోబర్ 21:** రాయ్‌పూర్ వేదికగా జింబాబ్వే మహిళలతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 92 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం 217 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 124 పరుగులకే పరిమితమైంది. భారత భారీ స్కోరు చేయడంలో సీనియర్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ కౌర్, విధ్వంసకర ఓపెనర్ షఫాలీ వర్మ కీలక పాత్ర పోషించారు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 41 బంతుల్లోనే 10 ఫోర్లు, 5 సిక్సర్లతో అజేయంగా 91 పరుగులు సాధించింది. మరోవైపు షఫాలీ వర్మ 37 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 69 పరుగులు చేసి రాణించింది.

### స్మృతి మంధాన రికార్డు బద్దలు కొట్టిన హర్మన్‌ప్రీత్:

ఈ మ్యాచ్‌లో అజేయంగా 91 పరుగులు చేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త రికార్డు సృష్టించింది. భారత గడ్డపై మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత బ్యాటర్ చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఇంతకుముందు ఈ రికార్డు స్మృతి మంధాన పేరిట ఉండేది. 2025 డిసెంబర్ 28న తిరువనంతపురంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో మంధాన 48 బంతుల్లో 80 పరుగులు చేయగా, తాజాగా ఆ రికార్డును హర్మన్‌ప్రీత్ అధిగమించింది.

### బౌలింగ్‌లో రాణించిన నందని శర్మ:

భారీ లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన జింబాబ్వేకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెలిస్ న్ద్లోవు ఖాతా తెరవకుండానే తొలి బంతికే ఔటైంది. షార్నే మేయర్స్ (60) పోరాడినప్పటికీ, భారత బౌలర్ల విజృంభణ ముందు నిలవలేకపోయారు. భారత బౌలర్లలో నందని శర్మ 4 ఓవర్లలో కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టింది. దీప్తి శర్మ, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి చెరో వికెట్ తీశారు. జింబాబ్వే తరఫున కెలిస్ న్ద్లోవు టీ20ల్లో అత్యధిక డకౌట్ల (9) రికార్డు నమోదు చేయగా, షార్నే మేయర్స్ ఒక ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు బాది రికార్డు సృష్టించింది. ఈ సిరీస్ విజయంతో భారత జట్టు నూతన జోరును ప్రదర్శించింది.

# ప్రపంచకప్ వేటకు యువ భారత్ సిద్ధం.. తొలి పోరు వెస్టిండీస్‌తో!

## మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్ 2027 షెడ్యూల్ విడుదల

**ఖాట్మండు/ఢాకా, అక్టోబర్ 21 :** మహిళా క్రికెట్‌లో యువ ప్రతిభను వెలికితీసే ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్ 2027 షెడ్యూల్, గ్రూపుల వివరాలను అంతర్జాతీయ క్రికెట్ మండలి అధికారికంగా విడుదల చేసింది. ఈసారిన ఈ మెగా టోర్నీకి బంగ్లాదేశ్, నేపాల్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. జనవరి 21 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ టోర్నీలో పాల్గొంటున్న 16 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు.

**గ్రూప్ ఏ: భారత్, ఐర్లాండ్, వెస్టిండీస్, నేపాల్**

**గ్రూప్ బీ: దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్థాన్, సమోవా**

**గ్రూప్ సీ: ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, నైజీరియా, యూఏఈ**

**గ్రూప్ డీ: ఇంగ్లండ్, శ్రీలంక, అమెరికా, స్కాట్లాండ్**

డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న భారత జట్టు గ్రూప్-ఏలో చోటు దక్కించుకుంది. ఆతిథ్య నేపాల్ జట్టు కూడా ఇదే గ్రూప్‌లో ఉండటం విశేషం. భారత్ తొలి మ్యాచ్ ఎవరితోనంటే? డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతున్న భారత అండర్-19 మహిళల జట్టు తన తొలి మ్యాచ్‌లో జనవరి 22న వెస్టిండీస్‌తో తలపడనుంది.







ఇక జనవరి 21న జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య బంగ్లాదేశ్, యూఏఈ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. టోర్నీ ఫార్మాట్ ఒ వేదికలు:బంగ్లాదేశ్ (చట్టోగ్రామ్, సిల్హెట్), నేపాల్ (ఖాట్మండు) దేశాల్లోని నాలుగు ప్రధాన స్టేడియాలలో ఈ టోర్నీ మ్యాచ్‌లు జరగనున్నాయి. జనవరి 26 వరకు గ్రూప్ దశ మ్యాచ్‌లు ముగుస్తాయి. ఆ తర్వాత సూపర్ సిక్స్ దశ, ఫిబ్రవరి 4న సెమీఫైనల్స్ నిర్వహించనున్నారు. టోర్నీలో అసలు సిసలైన ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 6న జరగనుండగా, వర్షం లాంటి అవాంతరాలు ఎదురైతే మ్యాచ్ నిర్వహణ కోసం ఫిబ్రవరి 7ను రిజర్వ్ డేగా కేటాయించారు.

# ఆ విషయంలో ఇప్పటికీ సందేహమే!



## ఆసక్తికర విషయాలు వెల్లడించిన మమితా బైజు!

ఈ ఏడాది వరుస హిట్ సినిమాలతో జోరు మీదున్నారు మలయాళ కథానాయిక మమితా బైజు. ప్రస్తుతం అగ్ర కథానాయకుల సరసన నటిస్తూ ఆఫర్లు అందుకుంటున్న ఈమె, 'బెత్లెహోం కుటుంబ యూనిట్' చిత్రం గురించి ఇటీవలే ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మమితా మాట్లాడుతూ.. "సూపర్ శరణ్య సినిమా షూటింగ్ అప్పుడే ముగిసింది. ఇంకా ఆ సినిమా విడుదల కూడా కాకముందే దర్శకుడు గిరీశ్ నాకు బెత్లెహోమ్ కుటుంబ యూనిట్ కథ చెప్పారు. ఆ సినిమాలో ఉన్న ప్రత్యేక పాత్రను నేను చేస్తేనే బాగుంటుందని ఆయన అన్నారు. అయితే ఆయన నాతో ఎందుకలా అన్నారో, నన్ను నమ్మడానికి ఆయనకు అంత ధైర్యం ఎలా వచ్చిందో నాకు ఇప్పటికీ తెలియదు. ఈ విషయంలో నాకు ఇప్పటికీ పెద్ద సందేహంగానే ఉంది'' అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. ''ప్రధాన కథానాయిక పాత్రను నేను పూర్తి స్థాయిలో చేయగలనని నేను కూడా నమ్మని సమయంలో దర్శకుడు గిరీశ్ నాపై ఎంతగానో నమ్మకం ఉంచారు. 'ప్రేమలు', 'బెత్లెహోమ్ కుటుంబ యూనిట్' చిత్రాల్లో నాకు మంచి అవకాశాలు ఇచ్చినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు" అని మమితా బైజు కృతజ్ఞతలు చెప్పుకొచ్చారు.




# ఏంటి మౌళి.. పబ్లిక్‌గా టిఫిన్ చేసేస్తున్నావ్..!

## 'దొంగ నా కొడుకు' టీజర్ విడుదల!

యూట్యూబర్‌గా విశేష ప్రజాదరణ పొంది, 'లిటిల్ హార్ట్స్' చిత్రంతో కథానాయకుడిగా మారి భారీ విజయాన్ని అందుకున్న యువ నటుడు మౌళి ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా చిత్రం 'దొంగ నా కొడుకు'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి శ్రీను కంబాల దర్శకత్వం వహిస్తున్నారు. కాగా, ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. పూర్తిస్థాయి క్రైమ్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వైజాగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో మౌళి 'ఈశ్వర్' అనే యువకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఏ పనీపాట లేకుండా ఖాళీగా తిరిగే ఈశ్వర్‌కు ఇంట్లో కూడా ఎలాంటి గౌరవం దక్కదు. అలాంటి ఈశ్వర్ జీవితంలోకి ఒక గర్ల్‌ఫ్రెండ్ రావడంతో కథ ఆసక్తికర మలుపు తిరుగుతుంది. ఊహించని విధంగా అతడి చేతికి భారీగా డబ్బు రావడం, ఆ తర్వాత ఎదురైన విచిత్ర పరిస్థితులు, సమస్యల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. ఈ టీజర్‌లో మౌళి తనదైన బాడీ లాంగ్వేజ్, ఫన్నీ మేనరిజమ్స్, టైమింగ్ కామెడీతో నవ్వులు పూయించాడు. 'దొంగ నా కొడుకు' అనే టైటిల్‌కు పూర్తి న్యాయం చేస్తూ క్రైమ్, కామెడీ అంశాలను దర్శకుడు శ్రీను కంబాల చక్కగా మేళవించినట్లు కనిపిస్తోంది. ఈ చిత్రంలో మౌళికి జోడీగా సుస్మితా శెట్టి నటిస్తుండగా, సీనియర్ నటులు అలీ, రఘుబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంతో ఉత్సాహాన్ని నింపిన ఈ 'దొంగ నా కొడుకు' చిత్రం వచ్చే నెల 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# రెండో ఇన్నింగ్స్‌లో వైపు

## రూటు మార్చిన 'కాజల్ అగర్వాల్..



టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోల సరసన వరుస బ్లాక్‌బస్టర్లతో అగ్ర కథానాయికగా చక్రం తిప్పిన 'చందమామ' కాజల్ అగర్వాల్, తన కెరీర్ రెండో ఇన్నింగ్స్‌లో సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. వివాహం, మాతృత్వం తర్వాత వెండితెరకు కొంతకాలం విరామం ఇచ్చిన ఈ సౌత్ బ్యూటీ, రీఎంట్రీలో మాత్రం కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా కథానాయికగా తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో అలరించిన కాజల్, సెకండ్ ఇన్నింగ్స్‌లో కంటెంట్ ఆధారిత సినిమాలకు, లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్టులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. 'సత్యభామ' వంటి యాక్షన్ థ్రిల్లర్ చిత్రాల్లో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించి నటనకు ప్రాధాన్యం ఉన్న రోల్స్ చేయగలనని నిరూపించుకున్నారు. రెగ్యులర్ హీరోయిన్ పాత్రల కంటే నటిగా గుర్తింపు తెచ్చే వైవిధ్యమైన కథలనే ఎంచుకుంటూ పయనిస్తున్నారు. కేవలం ఒక్క భాషకే పరిమితం కాకుండా పాన్-ఇండియా స్థాయిలో కూడా కాజల్ తన ముద్ర వేసేందుకు సిద్ధమవుతున్నారు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో పాటు నితేష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'రామాయణం' చిత్రంలో మండోదరిగా కీలక పాత్ర పోషిస్తూ నేషనల్ వైడ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, బాలీవుడ్ ప్రాజెక్టులపై కూడా దృష్టి సారిస్తూ తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ఎంతో ప్లాన్డ్‌గా కొనసాగిస్తున్నారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com